TELTEL/2021/81079 తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

ఆదివారం, ఏప్రిల్ 07, 2024 సంపుటి : 4 సంచిక : 172 వెల : రూ. 6.00 పేజీలు : 13

హైదరాబాద్ CIRCULATED FROM TELANGANA AND ANDHRAPRADESH



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్ జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231





## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రయాణికుల ఆందోళన

**అక్షర విజేత హైదరాబాద్ :**
శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు ఆందోళనకు దిగారు. హైదరాబాద్ నుంచి గోరఖ్‌పూర్ వెళ్లాల్సిన ఇండిగో విమానంలో సాంకేతిక లోపం ఏర్పడింది. దీంతో శనివారం ఉదయం నుంచి ప్రయాణికులు పడిగాపులు కాస్తున్నారు. ఎయిర్‌లైన్స్ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. అధికారుల తీరుపై ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం నుంచి కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రయాణికులు. విమానం గోరఖ్‌పూర్‌కు ఎప్పుడు బయల్దేరుతుందో అధికారులు స్పష్టత ఇవ్వలేదు.

# చర్లపల్లి జైలులో డబుల్ బెడ్‌రూమ్ కట్టిస్తాం




- రాష్ట్రాన్ని దోచుకుని మాపై నిందలా
- డబుల్ ఇండ్లు కట్టిన ఊర్లలో మీరు ఓట్లడగండి
- ఇందిరమ్మ ఇండ్లున్న ఊర్లలో మేం అడుగుతాం
- పదేళ్లలో వందేళ్ల విధ్వంసం చేసిన బీఆరెస్
- ఇదే తుక్కుగూడ నుంచి బీఆరెస్ను తరిమికొట్టాం
- ఇక్కడి నుంచే దేశంలోని బీజేపీని తరమాలి
- నమో అంటే.. నమ్మితే మోసం
- మా పాలన బాగుంటే 14 సీట్లలో గెలిపించండి
- తుక్కుగూడ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**అక్షర విజేత తుక్కుగూడ :**
అసెంబ్లీ ఎన్నికల్లో తుక్కుగూడ నుంచి మొదలై బీఆరెస్ అవినీతి, నియంతృత్వ పాలనను తరిమికొట్టినట్లుగానే, ఇక్కడి నుంచే దేశంలోని బీజేపీని తరిమికొట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం తుక్కుగూడలో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో ఆయన ప్రసంగించారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలను అమలు చేసుకున్న స్ఫూర్తితో జాతీయ స్థాయిలో కాంగ్రెస్ ఐదు గ్యారంటీలను ప్రజలకు ఇస్తున్నదని చెప్పారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా ఐదు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. దేశంలోని ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏటా 2కోట్ల ఉద్యోగాలిస్తామని చెప్పి పదేళ్లలో 20కోట్ల ఉద్యోగాలివ్వాల్సి ఉండగా, పార్లమెంటులో 7లక్షల 21వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చినట్లుగా చెప్పిన్నారు. అలాంటి బీజేపీకి ఎందుకు ఓటు వేయాలన్నారు. మద్దతు ధర అడిగిన రైతులను ఢిల్లీ సరిహద్దుల్లో 750మందిని పొట్టనపెట్టుకున్న మోదీ ప్రభుత్వానికి ఎందుకు ఓటేయాలన్నారు. ప్రజలు, ప్రాంతాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి, విభజన రాజకీయాలతో అధికారం కాపాడుకుంటున్న మోదీ ప్రభుత్వం ఈ దఫా ఉత్తర, దక్షిణ భారత దేశ ప్రజల మధ్య చీలికలు, మత విద్వేషాలతో అధికారంలోకి రావాలని చూస్తున్నదని హెచ్చరించారు.


(- మిగిలినది 2వ పేజీలో )


# బీజాపూర్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్

-ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి



**అక్షర విజేతబీజాపూర్ :**
ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మరోసారి ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. తెలంగాణ సరిహద్దు వెంబడి భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. గ్రేహౌండ్స్ సిబ్బంది, తెలంగాణకు చెందిన యాంటీ నక్సల్ దళం, ఛత్తీస్‌గఢ్ పోలీసులు సంయుక్తంగా పుజారీ కాంకేర్ అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కోసం కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టుల నుంచి పోలీసులు మూడు తుపాకులను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనా ప్రాంతంలో మావోయిస్టుల కోసం ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. కాగా, ఈ వారం మొదట్లో కూడా బీజాపూర్‌లో మావోయిస్టులకు, పోలీసులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఆ కాల్పుల్లో 13 మంది మావోయిస్టులు మరణించారు. వారిలో ముగ్గురు మహిళలు ఉన్నారు. కాగా, గడిచిన కొన్ని రోజుల నుంచి బీజపూర్ జిల్లాలో తరచూ ఎన్‌కౌంటర్‌లు చోటుచేసు కుంటుండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడు ఎక్కడ ఏం జరుగుతుందోనని నిత్యం భయపడుతున్నారు.

# ఎట్టకేలకు దూరదర్శన్‌లో ప్రసారమైన ద కేరళ స్టోరీ



**అక్షర విజేత తిరువనంతపురం:**
నిరసనల నేపథ్యంలో.. దూరదర్శన్.. ద కేరళ స్టోరీ చిత్రాన్ని శుక్రవారం ప్రసారం చేసింది. రాత్రి 8 గంటలకు డీడీలో ఆ సినిమా ప్రారంభమైంది. కేరళలోని సీపీఎం, కాంగ్రెస్ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించినా.. ఆ చిత్రాన్ని ప్రసారం చేశారు. మరో వైపు సీపీఎంకు చెందిన డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా విభాగం ఓ వీడియోను ప్రదర్శించింది. యూట్యూబర్ ధ్రువ్ రాథే తీసిన ద కేరళ స్టోరీ ట్రూ ఆర్ ఫేక్ వీడియోను రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ప్లే చేశారు. యూత్ కాంగ్రెస్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. నగరంలో ఉన్న డీడీ ఆఫీసుకు రాత్రి 8.30 నిమిషాలకు నిరసన ర్యాలీ తీసింది. అంతకుముందు సీపీఎం, కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల సంఘంకు ఫిర్యాదు చేశారు. ఆ సినిమా ప్రదర్శనతో మతపరమైన సమస్యలు ఉత్పన్నం అవుతాయని, సినిమా స్క్రీనింగ్‌ను ఆపాలని కోరాయి.

# పీకితే మొక్కలు ఏడుస్తున్నాయట

- అధ్యయనంలో కీలక విషయాలు



**అక్షర విజేత :**
మొక్కలు సైతం ఆక్రందనలు చేస్తాయని ఓ అధ్యయనంలో తేలింది. ఈ ధ్వని చిటికెలు వేసినట్లుగా ఉంటాయని పరిశోధనకులు తెలిపారు. ఇవి మనుషులకు మాత్రం వినబడవని పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌కు చెందిన టెల్ అవీవ్ యూనివర్సిటీ పరిశోధకుల అధ్యయనంలో ఈ విషయం తేలింది. ఈ పరిశోధనపై 'సెల్' జర్నల్‌లో ప్రచురితమైంది. చెట్లు, మొక్కలను కూకటివేళ్లతో సహా తొలగించిన సమయంలో లేదంటే కాండాన్ని నరికిన సందర్భంలో అవి ఆక్రందనలు చేస్తాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. తమ పరిస్థితిని చుట్టూ ఉన్న జీవాలకు ఆక్రందనను తమదైన శైలిలో మొక్కలు తెలియజేస్తున్నట్లుగా గుర్తించారు. అయితే, సాధారణ సమయాల్లోనూ మొక్కలు పలు రకాల శబ్దాలు చేస్తాయని.. అవి మనిషులు మాత్రం వినలేరని.. కొన్ని శబ్దాలను పలు జంతువులు, కీటకాలు గుర్తిస్తున్నట్లుగా తేల్చారు. అయితే, కీటకాలు, ఇతర జంతువులు సమాచార మార్పిడి కోసం శబ్దాలు చేస్తున్నాయని.. వాటితో నిత్యం 'సంభాషించే' మొక్కలు ఎలాంటి శబ్దాలు చేయని భావించడం సరికాదని శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు. ఒత్తిడి సమయాల్లో చెట్లు, మొక్కలు తమ రంగులు మార్చుకోవడం, కొన్ని సమయాల్లో ముడుచుకుపోవడం, ఇతర మార్పులకు లోనవడం సాధారణంగా చూస్తూ ఉంటాం. అయితే, ఇవి శబ్దాలను వెలువరిస్తాయా?.. అవి ఎలా ఉంటాయో తెలుసుకునేందుకు శాస్త్రవేత్తల బృందం అధ్యయనం నిర్వహించింది. అయితే, పరిశోధన కోసం టమాట, పొగాకు మొక్కలను శాస్త్రవేత్తల బృందం ఎంచుకున్నది. ఇవి కిష్టసమయంలో ఉన్నప్పుడు, సాధారణ సమయంలో చేసే శబ్దాలను పరిశీలించారు. ఇందుకు ప్రత్యేకంగా మెషీన్ లర్నింగ్ అల్గారిథమ్‌ని వినియోగించారు. దాని సహాయంతో మొక్కలు వివిధ సందర్భాల్లో చేసిన శబ్దాల మధ్య భేదాలను పరిశీలించారు. ఒత్తిడి సమయాల్లో మొక్కలు మీటర్ దూరం వరకు వినిపించేలా హై పిచ్ శబ్దాలు చేస్తాయని తేలింది. మిగతా సమయాల్లో ప్రశాంతంగానే ఉన్నట్లుగా నిపుణులు గుర్తించారు. అయితే, మొక్కలు ఈ శబ్దాలను ఎలా చేస్తాయనేది పూర్తిగా తెలియాల్సి ఉన్నది.

# ఒక్క నిర్ణయం వందేళ్ల గమనాన్ని నిర్దేశిస్తుంది: ప్రధాని మోదీ



**అక్షర విజేత రాజస్థాన్:**
దేశంలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. జాతీయ పార్టీల కీలక నేతలు సైతం నువ్వా నేనా అన్నట్లు ఎలక్షన్ క్యాంపెయిన్ చేస్తున్నారు. ఇందులో భాగంగానే ప్రధాని నరేంద్ర మోదీ దేశం మొత్తం పర్యటిస్తున్నారు. తాజాగా రాజస్థాన్‌లోని అజ్మీర్ బహిరంగ సభలో పాల్గొన్నారు.రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. కొన్నిసార్లు పౌరులు తీసుకునే నిర్ణయం రాబోయే 100 సంవత్సరాల గమనాన్ని నిర్దేశిస్తుంది. అలాంటి అవకాశం ఇప్పుడు ఎన్నికలు రూపంలో ఒకటి వచ్చిందని అన్నారు. భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ని ఏప్రిల్ 6న స్థాపించారు. పార్టీ నేటికి 44వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా.. పుష్కర్ ప్రాంతాన్ని సందర్శించే అవకాశం రావడం యాదృచ్ఛికమని అన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా నిర్మించడానికి బీజేపీ పాటు పడుతోందని.. 2047 నాటికి వికసిత్ భారత్ సాధ్యమవుతుందని అన్నారు. బీజేపీ పాలనలో రాజస్థాన్ అభివృద్ధి ఉన్నత శిఖరాలకు చేరుకుందని మోదీ అన్నారు. రాజస్థాన్‌లో ఏప్రిల్ 19, 26న రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. 12 లోక్‌సభ స్థానాలకు మొదటి దశలో ఏప్రిల్ 19న, మిగిలిన 13 స్థానాలకు ఏప్రిల్ 26న రెండో దశలో పోలింగ్ జరగనుంది. మొదటి దశలో, గంగానగర్, బికనీర్, చురు, జుంజును, సికార్ , జైపూర్ రూరల్, జైపూర్, అల్వార్, భరత్‌పూర్, కరౌలీ–ధోల్‌పూర్, దౌసా, నాగౌర్‌లలో ఓటింగ్ జరగనుంది. రెండో దశలో టోంక్–సవాయి మాధోపూర్, అజ్మీర్, పాలి , జోధ్‌పూర్, బార్మర్, జలోర్, ఉదయ్‌పూర్, బన్స్వారా, చిత్తోర్‌గఢ్, రాజ్‌సమంద్, భిల్వారా, కోట, ఝులావర్–బరన్ ప్రాంతాల్లో ఓటింగ్ జరుగుతుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 25 స్థానాలకు గాను 24 స్థానాలను బీజేపీ గెలుచుకోగా, రాష్ట్రీయ లోక్‌తాంత్రిక్ పార్టీ ఒకటి గెలుచుకుంది.

# భారీ అగ్నిప్రమాదం తగులబడ్డ 150 స్క్రాప్ దుకాణాలు



**అక్షర విజేత మహారాష్ట్ర :**
మహారాష్ట్రలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. పుణె సిటీలోని చింఛ్వాడ్ ప్రాంతంలోగల కుదల్‌వాడి ఏరియాలో ఏకంగా 150 స్క్రాప్ షాపులకు మంటలు అంటుకున్నాయి. దాంతో ఏరియా అంతటా పెద్దఎత్తు మంటలు చెలరేగాయి. పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగకమ్మింది. దాంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బందితో కలిసి హుటాహుటిన ఘటన ప్రాంతానికి చేరుకుని ఫైరింజన్‌ల సాయంతో మంటలను ఆర్పేశారు. అర్ధరాత్రి 1.30 గంటలకు ప్రమాదం జరుగగా తెల్లవారుజామున మంటలు అదుపులోకి వచ్చాయని అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు.

# బెంగాల్‌లో అర్ధరాత్రి ఎన్ఐఏ పోలీసులపై దాడి

-'దీదీ' కీలక వ్యాఖ్యలు

**అక్షర విజేత కలకత్తా :**
పశ్చిమబెంగాల్ మేదినీపూర్‌లో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ(ఎన్ఐఏ) పోలీసులపై శుక్రవారం(ఏప్రిల్ 5) అర్ధరాత్రి స్థానికులు ఇటుకలు, రాళ్లతో దాడి చేసిన ఘటనపై సీఎం మమతాబెనర్జీ స్పందించారు. 'అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చెప్పాపెట్టకుండా వస్తే



ఏం చేయాలో మేదినిపూర్ భూపతినగర్ వాసులు కూడా అదే చేశారు. అసలు అర్ధరాత్రి అక్కడికి వెళ్లేందుకు ఎన్ఐకు అనుమతి ఉందా. ఎన్ఐఏకు ఏం అధికారం ఉందని ఇలాంటివి చేస్తున్నారు. బీజేపీకి మేలు చేసేందుకే ఇదంతా చేస్తున్నారు. బీజేపీ నీచ రాజకీయాలపై అందరూ కలిసి పోరాడాలి' అని మమత పిలుపునిచ్చారు. కాగా,2022 బాంబు పేలుడు కేసు దర్యాప్తు నిమిత్తం భూపతినగర్ వెళ్లిన ఎన్ఐఏ పోలీసులపై స్థానికులు మూకుమ్మడిగా దాడికి దిగారు. బాంబు పేలుడు కేసులో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కలకత్తా వెళుతుండగా ఈ దాడి జరిగిందని ఎన్ఐఏ అధికారి ఒకరు తెలిపారు . స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారమిచ్చిన తర్వాతే తాము అక్కడికి వెళ్లామని చెప్పారు. ఎన్ఐఏ పోలీసులపై దాడి అత్యంత దారుణ ఘటన అని బెంగాల్ బీజేపీ ఖండించింది. ఇది తృణమూల్ కాంగ్రెస్ గూండాల పనేనని బీజేపీ నేతలు ఆరోపించారు. బాంబు పేలుళ్ల కేసు దర్యాప్తును తృణమూల్ అడ్డుకోవాలని చూస్తోందన్నారు.

# కోవిడ్ కంటే 100 రెట్లు ప్రమాదకర వైరస్



**అక్షర విజేత :**
కోవిడ్ సంక్షోభాన్ని మరిచిపోకముందే మరో విపత్తు వస్తుందని నిపుణులు వెల్లడించారు. కోవిడ్ కంటే బర్డ్ ఫ్లూ 100 రెట్లు ఎక్కువ ప్రమాదకరంగా వ్యాపిస్తుందని చెబుతున్నారు. అమెరికాలోని టెక్సాస్ లో బర్డ్ ఫ్లూ వేరియంట్ %ఎ5చీ%1 వైరస్ సోకిన ఒక కార్మికుడు అతని ఆరోగ్యం క్షీణించడం మరియు అతని కళ్ళు ఎర్రగా మారడంతో ఐసోలేషన్‌కు తీసుకెళ్లినట్లు చెప్పబడింది. ఇది క్రమంగా మనుషులకూ వ్యాపిస్తే మరణాల రేటు గణనీయంగా పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు.

# కొత్త రికార్డు నెలకొల్పిన డీమ్యాట్ ఖాతాలు..!




**అక్షర విజేత :** మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెట్టినా, దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ చేయాలన్నా బ్యాంకుల్లో డీ-మ్యాట్ ఖాతాలు తెరవడం తప్పనిసరి. దేశంలో డీమ్యాట్ ఖాతాలు కొత్త రికార్డు నమోదు చేశాయి. భారత్‌లో 2023-24 ఆర్థిక సంవత్సరంలో డీమ్యాట్ ఖాతాలు కొత్తగా 3.70 కోట్ల ఖాతాలు ప్రారంభం అయ్యాయి. ఇటీవలి కాలంలో దేశీయ స్టాక్ మార్కెట్లలో ఆకర్షణీయ లాభాలు వస్తుండటంతో ఇన్వెస్టర్లలో సానుకూలత నెలకొంది. ప్రతి నెలా సరాసరి 30 లక్షల మందికి పైగా కొత్త డీమ్యాట్ ఖాతాలను తెరుస్తున్నారు. దీంతో డీమ్యాట్ ఖాతాలు 15 కోట్లకు చేరాయి. దేశీయ స్టాక్ మార్కెట్లపై ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ మోర్గాన్ స్టాన్లీ అంచనాలతో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు భారత్ మార్కెట్‌పై మనస్సు పారేసుకున్నారు. మరోవైపు, మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులకు ఆసక్తి పెరిగింది. స్టాక్ మార్కెట్లతోపాటు మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడులతో 2023-24లో డీమ్యాట్ ఖాతాల సంఖ్య 3.7 కోట్లకు చేరుకున్నది. 2022-23తో పోలిస్తే గత ఆర్థిక సంవత్సరంలో 32 శాతం ఎక్కువ.

గతేడాది మార్చిలో స్టాక్ మార్కెట్లు కనిష్టాలకు చేరుకోవడంతో రిటైల్ ఇన్వెస్టర్ల కొనుగోళ్లకు దిగారు. మరోవైపు ఐపీఓల ద్వారా పలు సంస్థలు దేశీయ స్టాక్ మార్కెట్లలో లిస్ట్ కావడం కూడా డీమ్యాట్ ఖాతాలు పెరగడానికి కారణం. గత ఆర్థిక సంవత్సరంలో 76 కంపెనీలు ఐపీఓ ద్వారా రూ.61,291 కోట్లు సమీకరించాయి.

# ఉదాసీనతతోనే తక్కువ పోలింగ్

- ఓటింగ్‌కు రాని యువత, పట్టణవాసులు
- నాలుగు నియోజకవర్గాల్లో తక్కువ పోలింగ్
- రాష్ట్రంలో అధిక పోలింగ్‌పై దృష్టి సారించండి
- సీఈవోలతో వీడియో కాన్ఫరెన్స్‌లో ఈసీఐ



**అక్షర విజేత హైదరాబాద్ :** యువకులు, పట్టణ ఓటర్లు ఎన్నికల ప్రక్రియ పట్ల ఉదాసీనతతోపాటు ఇతర కారణాల వల్ల దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తకువగా నమోదైందని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్‌కుమార్ చెప్పారు. శుక్రవారం ఢిల్లీలోని ఎన్నికల కమిషన్ ప్రధాన కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వికాస్‌రాజ్, జాయింట్ సీఈవో సర్ఫరాజ్ అహ్మద్, సీఈవో కార్యాలయం నుంచి హాజరయ్యారు. వివిధ రాష్ట్రాల సీఈవోలను ఉద్దేశించి రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ.. తకువ శాతాలు నమోదు కావడానికి ఏదైనా నిర్దిష్ట సమస్య ఉంటే కమిషన్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ హైదరాబాద్ గురించి ప్రజెంటేషన్ ఇచ్చారు. యువకుల ఉదాసీనత, రోజువారీ వేతనాలు పొందేవారు పోలింగ్ రోజున సెలవు ప్రకటించినప్పటికీ పనికి వెళ్లడం, ఒకే కుటుంబంలోని ఓటర్లను వేర్వేరు బూత్‌లకు కేటాయించడం, అంతర్గత వలసలు, క్యూలో వేచి ఉండటమే తకువ ఓటింగ్‌కు కారణమని చెప్పారు. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు విస్తృతంగా ప్రచారంతోపాటు పౌరులను భాగస్వాములను చేస్తామని తెలిపారు.

**సగటు ఓటింగ్ శాతం 62.77 మాత్రమే :** దేశంలో తక్కువ ఓటింగ్ నమోదవుతున్న నియోజకవర్గాలపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టి పెట్టింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా తక్కువ ఓటింగ్ శాతం నమోదైన టాప్ 50 లోక్‌సభ నియోజకవర్గాలను గుర్తించింది. 2019లో దేశవ్యాప్తంగా సగటు ఓటింగ్ శాతం 67.40 కాగా తెలంగాణలో 62.77 శాతం మాత్రమే నమోదైంది. అతి తక్కువ పోలింగ్ జరిగిన 50 నియోజకవర్గాల జాబితాలో తెలంగాణ నుంచి హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవేళ్ల నియోజకవర్గాలు ఉన్నాయి. ఓటింగ్ శాతం పెంచడానికి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించడంపై దృష్టి సారించారు.

# చర్లపల్లి జైలులో డబుల్ బెడ్‌రూమ్ కట్టిస్తాం

నమో అంటే నమ్మితే మోసమని అభివర్ణించారు. హైదరాబాద్ అభివృద్ధికి, తెలంగాణ విభజన చట్టం హామీలను అమలు చేయకుండా, ఏడు మండలాలను ఏపీలో కలిపిన మోదీ ప్రభుత్వానికి ఎందుకు ఓటేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆరెస్‌ను బొంద పెట్టినట్లుగానే పార్లమెంటు ఎన్నికలోప్ల బీజేపీని బొందపెట్టాలని పిలుపునిచ్చారు.

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తీవ్రంగా విరుచుకుపడిన రేవంత్‌రెడ్డి.. ఆ మధ్యలో కుక్కలు మొరిగితే.. నిన్న మొన్న ఒక నక్క సూర్యాపేట, కరీంనగర్‌లకు వెళ్లి తమను అభ్యంతరకర భాషలో తిట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భాష, భావం, ప్రజాసమస్యల గూర్చి మాట్లాడిన మాజీ సీఎం వెంట్రుక కూడా పీకలేదని అంటున్నారని చెప్పారు. తెలంగాణను పదేళ్లుగా దోపిడి దొంగల్లా దోచుకుని, అడవి పందుల్లాగా పదేళ్లలో వందేళ్ల విధ్వంసం చేసి ఇప్పుడు వెంటుక కూడా పీకలేవంటున్నాడన్న రేవంత్‌రెడ్డి.. తమ కార్యకర్తలు తలుచుకుంటూ ముడ్డి మీద డ్రాయర్ కూడా ఉండదని హెచ్చరించారు. ఏదో కాలు విరిగిందని, అధికారం పోయిందన్న బాధ, కూతురు జైలుకు పోయిందన్న బాధలో ఉన్నారని కాస్త ఓపిక పట్టామని చెప్పారు. 'నువ్వు తిడితే పడటానికి నేను జానారెడ్డి అంత ఓపిక ఉన్నోడిని కాదు.. నేను రేవంత్‌రెడ్డిని. నీ అంగీలాగు ఉడబెరికి చర్లపల్లి జైల్లో చిప్పకూడు తినిపిస్తా' అంటూ ఘాటుగా హెచ్చరించారు. పేదలకు నీవు కట్టిస్తానన్న డబుల్ బెడ్ రూమ్‌లు ఇళ్లు కట్టించకపోయినా తాను మాత్రం కేసీఆర్, ఆయన కొడుకు, బిడ్డ, అల్లుడు ఉండే విధంగా డబుల్ బెడ్‌రూమ్ కట్టిస్తానన్నారు. రాష్ట్రంలోని పేదలకు 22 వేల 500 కోట్లతో 4 లక్షల 50వేల ఇండ్లను నిర్మించుకోబోతున్నామన్నారు. 'కేసీఆర్‌కు సవాల్ విసరుతున్నా.. డబుల్ బెడ్రూమ్ ఇండ్లు కట్టిన ఊర్లలో నీవు ఓట్లు అడుగు.. ఇందిరమ్మ ఇండ్లు కట్టిన ఊర్లో మేం ఓట్లు అడుగుతాం' అని చెప్పారు. బీఆరెస్‌కు ఈ ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవని స్పష్టం చేశారు.

మా పాలన బాగుంటే లోక్‌సభ ఎన్నికల్లో గెలిపించండి తాము వంద రోజుల్లో మంచి పాలన చేశామని ప్రజలు భావిస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తే తమను పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించాలని రేవంత్‌రెడ్డి కోరారు. తెలంగాణకు కేంద్రం నుంచి నిధులు రావాలంటే కాంగ్రెస్‌కు రాష్ట్రంలో 14 సీట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నాలుగువేల కిలోమీటర్లు రాహుల్‌గాంధీ పాదయాత్ర చేసి దేశంలోని పేదలు, బడుగులకు అండగా నిలబడ్డారని చెప్పారు. అలాంటి నాయకుడు దేశానికి ప్రధానిగా ఉండాలని ఆకాంక్షించారు. హెలికాప్టర్లలో, విమానాల్లో తిరుగుతూ గంట గంటకూ డ్రెస్‌లు మార్చే మోదీ ప్రధానిగా ఉండరాదని స్పష్టంచేశారు. ఈ లోక్‌సభ ఎన్నికలు మోదీ పరివార్‌కు, గాంధీ పరివార్‌కు మధ్య జరుగుతున్నాయని రేవంత్‌రెడ్డి అభివర్ణించారు.

మోదీ పరివార్ అంటే ఈడీ, ఐటీ, సీబీఐ, ఈవీఎంలు అని, గాంధీ పరివార్ అంటే త్యాగాల కుటుంబం సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంకగాంధీ, కాంగ్రెస్ కార్యకర్తలు అని అన్నారు. ఎన్నికల్లో ప్రజలు గాంధీ పరివార్‌ను గెలిపించాలన్నారు. ఇక్కడకు వచ్చిన ప్రజలను చూస్తోంటే ఉత్తర తెలంగాణ నుంచి గోదావరి, దక్షిణ తెలంగాణ నుంచి కృష్ణా నది ఒకేసారి పోటెత్తినట్లుందని చెప్పారు. మీ శ్రమ, మీ కష్టం, మీ త్యాగంతోనే తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందన్న రేవంత్‌రెడ్డి.. తెలంగాణ స్ఫూర్తితో కేంద్రంలోనూ కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొద్దామని పిలుపునిచ్చారు. ఈ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, డీ శ్రీధరాబాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క ప్రభృతులు ప్రసంగించారు.

# రాజ్యసభ సభ్యుడిగా జేపీ నడ్డా ప్రమాణం



**అక్షర విజేత గుజరాత్ :** భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా పెద్దల సభకు నామినేట్ అయిన విషయం తెలిసిందే. గుజరాత్ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఇందులో భాగంగా రాజ్యసభ సభ్యుడిగా శనివారం ప్రమాణం చేశారు. నడ్డాతో ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌కర్ ప్రమాణం చేయించారు.

కాగా, గతంలో నడ్డా హిమాచల్ ప్రదేశ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిథ్యం వహించిన విషయం తెలిసిందే. ఆయన పదవీ కాలం ఈ నెల (ఏప్రిల్)తో ముగిసింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో పదవీకాలం ముగిసిన 57 మంది రాజ్యసభ సభ్యుల్లో ఆయన ఒకరు. దీంతో నెల ముందే ఆయన తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. దీంతో ఆయన్ని బీజేపీ ప్రభుత్వం గుజరాత్ నుంచి రాజ్యసభకు నామినేట్ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా ఆయన రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు.

# అమెరికాలో మరో భారత విద్యార్థి మృతి

- నెల రోజుల్లో నలుగురు!



**అక్షర విజేత :** అమెరికాలో మరో భారత విద్యార్థి మరణించాడు. ఒహాయోలో ఉమా గద్దె అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఫలితంగా.. అమెరికాలో నెల రోజుల్లో నలుగురు భారతీయులు మృతిచెందారు.

అమెరికాలోని ఒహాయో రాష్ట్రంలో ఓ భారతీయ విద్యార్థి మృతి చెందాడు. అతను ఎలా మరణించాడో ఇంకా తెలియరాలేదు. కాగా.. ఈ కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని న్యూయార్క్?లోని భారత కాన్సులేట్ ఓ ప్రకటన ద్వారా తెలిపింది. అతని పేరు ఉమా సత్యసాయి గద్దె అని పేర్కొంది.

**అమెరికాలో భారతీయుడు మృతి :** 'ఒహాయోలోని క్లీవ్?ల్యాండ్?లో భారతీయ విద్యార్థి ఉమా సత్యసాయి గద్దె దురదృష్టవశాత్తు మరణించడం చాలా బాధాకరం,' అని న్యూయార్క్?లోని భారత కాన్సులేట్ జనరల్ ఒక పోస్ట్? ద్వారా పేర్కొన్నారు.

ఈ మృతిపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోందని, భారత్?లోని విద్యార్థి కుటుంబంతో టచ్?లో ఉన్నామని కాన్సులేట్ తెలిపింది. ఉమా గద్దె పార్థివదేహాన్ని వీలైనంత త్వరగా భారత్?కు తరలించడం సహా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నట్లు కాన్సులేట్ స్పష్టం చేసింది. అయితే.. ఉమా గద్దె ఎలా మరణించాడు? అన్న విషయంపై ఇంకా స్పష్టత రాలేదు.

**నెల రోజుల్లో నలుగురు మృతి :** 2024 ప్రారంభం నుంచి అమెరికాలో ఆరుగురు కన్నా ఎక్కువ మంది భారతీయ, భారత సంతతి విద్యార్థులు మరణించారు. దాడుల సంఖ్య విపరీతంగా పెరుగుతుండటం అందరిలోనూ ఆందోళన కలిగిస్తోంది. గత నెలలో మిస్సోరీలోని సెయింట్ లూయిస్?లో భారత్?కు చెందిన 34 ఏళ్ల క్లాసికల్ డ్యాన్సర్ అమర్ నాథ్ ఘోష్?ను దుండగులు కాల్చి చంపారు. పర్డ్యూ యూనివర్శిటీలో చదువుతున్న 23ఏళ్ల భారతీయ అమెరికన్ విద్యార్థి సమీర్ కామత్.. ఫిబ్రవరి 5న ఇండియానాలోని ప్రకృతి సంరక్షణ కేంద్రంలో శవమై కనిపించాడు. ఇది తీవ్ర కలకలం సృష్టించింది.

ఫిబ్రవరి 2న వాషింగ్టన్?లోని ఓ రెస్టారెంట్ వెలుపల జరిగిన దాడిలో భారత సంతతికి చెందిన ఐటీ ఎగ్జిక్యూటివ్ వివేక్ తనేజా (41) ప్రాణాలు కోల్పోయాడు. భారతీయులు, భారత సంతతికి చెందిన వ్యక్తులు/విద్యార్థులపై వరుస దాడుల నేపథ్యంలో వాషింగ్టన్?లోని భారత రాయబార కార్యాలయం, వివిధ ప్రాంతాల్లోని కాన్సులేట్ల అధికారులు.. అమెరికా నలుమూలల నుంచి వచ్చిన భారతీయ విద్యార్థులతో వర్చువల్ ఇంటరాక్షన్ నిర్వహించి, విద్యార్థుల శ్రేయస్సుకు సంబంధించిన వివిధ అంశాలు, పలుకబడి ఉన్న ప్రవాస భారతీయులతో కనెక్ట్ అయ్యే మార్గాలపై చర్చించారు.

చార్జ్ డీ అఫైర్స్ అంబాసిడర్ శ్రీప్రియ రంగనాథన్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో అమెరికాలోని 90 విశ్వవిద్యాలయాలకు చెందిన 150 మంది ఇండియన్ స్టూడెంట్ అసోసియేషన్ ఆఫీస్ బేరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. అట్లాంటా, చికాగో, హ్యూస్టన్, న్యూయార్క్, శాన్ఫ్రాన్సిస్కో, సియాటెల్లోని భారత కాన్సులేట్ జనరల్స్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించినట్టు సమాచారం. ఏది ఏమైనా.. చదువు, ఉద్యోగాల కోసం వెళ్లుతున్న భారతీయులు అమెరికాలో ప్రాణాలు కోల్పోతుండటం ఆందోళన కలిగిస్తున్న విషయం. గతేడాది కూడా ఇలాంటి ఘటనలు చాలా చోటు చేసుకున్నాయి. భారత్?లో ఉంటున్న తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన కనిపిస్తున్నాయి.

# కాంగ్రెస్ మోసాలకు కేరాఫ్ అడ్రస్,

## ఫోన్ ట్యాపింగ్ కు కేసీఆర్ కుటుంబమే కారణం

- బండి సంజయ్



**అక్షర విజేత హైదరాబాద్ :** కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలూ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని బీజేపీ ఎంపీ బండి సంజయ్ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కు కేసీఆర్ కుటుంబమే కారణమని ఆరోపించారు. తన ఫోన్ కూడా ట్యాపింగ్ చేశారని సంచలన ఆరోపణలు చేశారు.

కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసాలకు కేరాఫ్ అడ్రస్ అని, ఆ పార్టీది 'ఆపన్న హస్తం కాదు..భస్మాసుర హస్తమని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా 'పాంచ్ న్యాయ్' పేరుతో కాంగ్రెస్ సరికొత్త హామీలతో ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమైందన్నారు. తెలంగాణను 10 ఏళ్ల పాటు పాలించిన కేసీఆర్, రాష్ట్రంలో రైతుల దుస్థితికి ప్రధాన కారణమని విమర్శించారు. 30 లక్షల ఎకరాల్లో పంట నష్టపోతే ఏనాడూ సాయమందించని కేసీఆర్ సిగ్గు లేకుండా రైతులపట్ల ప్రేమను ఒలకబోస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ మోసపూరిత పార్టీలేనని, రైతులు, నేతన్నల దుస్థితికి రెండు పార్టీలే కారణమని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని నేతన్నల దుస్థితికి నిరసనగా వారిని ఆదుకోవాలనే ప్రధాన డిమాండ్ తో ఈనెల 10న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సిరిసిల్లలో 'దీక్ష' చేస్తున్నట్లు ప్రకటించారు. భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బీజేపీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపిన బండి సంజయ్ కరీంనగర్ లో మీడియాతో మాట్లాడారు. 2 సీట్లతో మొదలైన ప్రస్తానం మోదీ, నడ్డా నాయకత్వంలో 400 సీట్ల దిశగా పయనిస్తోందని తెలిపారు. 2 సీట్లతో ఏం సాధిస్తారని వెక్కిరించిన పార్టీలే బీజేపీ దెబ్బకు కాలగర్భంలో కలిశాయని చెప్పారు. కాంగ్రెస్ సింగిల్ డిజిట్ దిశగా పతనమవుతోందని తెలిపారు. నయీం ఆస్తులపై విచారణ జరపడంతోపాటు ఆస్తులను దోచుకున్న కేసీఆర్ కుటుంబంపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్ సెంటిమెంట్ రెచ్చగొట్టి లబ్ధిపొందాలని చూస్తుండు

పొలంబాటలో భాగంగా మాజీ సీఎం కేసీఆర్ ఎండిపోయిన పంటలను పరిశీలించడం సంతోషకరమే అయినప్పటికీ కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఇబ్బందులు పడ్డ రైతులు ఇప్పుడు గుర్తుకు వచ్చారా అని బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ మళ్లీ తన భాషను స్టార్ట్ చేసిండు.. తెలంగాణ ఇయ్యాళ అథోగతి పాలుకావడానికి ఆ భాషే కారణమని ఆరోపించారు. తెలంగాణ సెంటిమెంట్ ను రగిలించి లబ్ది పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు.. రైతులెందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. 10 ఏళ్ల పాలనలో 30 లక్షల ఎకరాల్లో పంటలు నష్టపోతే ఏ ఒక్క రైతును ఆదుకో లేదన్నారు. 10 ఏళ్లలో 11 లక్షల మందికి పైగా రైతులు చచ్చిపోతే ఏ ఒక్క రైతు కుటుంబాన్ని పరామర్శించలే... లక్ష రుణమాఫీ అమలు చేస్తానని చేయలే... కౌలు రైతులకు నయాపైసా సాయం చేయలే... వ్యవసాయ కూలీల ఉసే ఎత్తలేదని విమర్శించారు. ముగ్దుంపూర్ బోయినపల్లిలో ఎండిపోయిన పంటలను చూసిన కేసీఆర్ పోయినసారి వడగండ్ల వానలతో రామడుగు మండలం లక్ష్మీపూర్ వచ్చి ఎకరాకు రూ.10 వేలు పరిహారం ఇస్తానని హామీ ఇచ్చి ఎందుకు మాట తప్పావని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే రైతులకు బేడీలు వేసి జైలుకు పంపించారని, వరి వేస్తే ఉరే గతి అని రైతుల బతుకులు బర్బాద్ చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఫసల్ బీమా పథకం పనికిరాదంటివి%ూ% మరి సమగ్ర పంటల బీమా పథకాన్ని ఎందుకు అమలు చేయలేకపోయారని ప్రశ్నించారు. లక్ష రుణమాఫీ చేస్తానని మాట తప్పడంవల్ల రైతులను డిఫాల్టర్లుగా మార్చిన చరిత్ర కేసీఆర్ దేనని ఆరోపించారు.

**ఆపన్న హస్తం కాదు.. భస్మాసుర హస్తం :** కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం%ూ% అది ఆపన్న హస్తం కాదు.. భస్మాసుర హస్తమని బండి సంజయ్వ మర్శించారు. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేయకుండానే చేసినట్లుగా ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటన్నారు. "రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు ఎకరాకు 15 వేలిస్తాం... వ్యవసాయ కూలీలకు 12 వేలిస్తాం... వడ్లకు క్వింటాలుకు 5 వందల రూపాయల చొప్పున బోనస్ ఇస్తాం. తాలు, తరుగు, తేమతో పనిలే/కుండా వడ్లన్నీ మేమే కొంటాం. సమగ్ర పంటల బీమా పథకాన్ని తీసుకొస్తాం.. రైతు కమిషన్ ను ఏర్పాటు చేస్తాం"అని హామీలిచ్చారు కదా? ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఆసరా పెన్షన్ ను రూ.4 వేలకు పెంచుతామన్నారు. మహిళలకు నెలనెలా రూ.2వేల 500 ఇస్తామన్నారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ అమలు చేస్తామన్నారు. విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు ఇస్తామన్నారు.. మరి వందరోజులు పూరైనా ఎందుకు వాటిని అమలు చేయలేదో సమాధానం చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు

**ఫోన్ ట్యాపింగ్ కు కేసీఆర్ కుటుంబమే కారణం :** కాంగ్రెస్, బీఆర్ఎస్రెం డు పార్టీలు అవగాహనతో వెళుతున్నాయని బండి సంజయ్ ఆరోపించారు. అందుకే బీఆర్ఎస్ అవినీతిపై చర్యలు తీసుకోదు... కాళేశ్వరం అక్రమాలపై కేసీఆర్ కుటుంబంపై కేసులు పెట్టదని విమర్శించారు. అందుకు ప్రతిఫలంగా 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయడం లేదని అసెంబ్లీలో బీఆర్ఎస్ నిలదీయదని తెలిపారు. రెండు పార్టీలు లోపల కుమ్మక్కై పైన డ్రామాలాడుతున్నాయని, ప్రజలు గమనించాలని కోరారు. వాళ్లకు చిత్తుశుద్ధి ఉంటే కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. నయీం ఆస్తులను కేసీఆర్ కుటుంబం దోచుకుందని అందరికీ తెలుసు%ూ% దమ్ముంటే నయీం ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు. ఈ వ్యవహారంపై సిట్ విచారణను కొనసాగించాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్, మియాపూర్ భూముల కుంభకోణంపై విచారణ జరపాలన్నారు. వీటిపై విచారణ జరపకుండా ఫోన్ ట్యాపింగ్ పేరుతో ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ దోషులను వదిలేది లేదని చెబుతున్నా, కేసీఆర్ కుటుంబమే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఉందన్నారు. మరి ఎందుకు వాళ్లను అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. నా ఫోన్ ను కూడా ట్యాపింగ్ చేశారని, అందుకే ఆనాడు నేను ఈ విషయాన్ని పదేపదే చెప్పినా ఎవరు పట్టించుకోలేదన్నారు. అంతర్గత విషయాలను, పార్టీ కోర్ కమిటీలో చర్చించిన విషయాలను కూడా ట్యాప్ చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ లాంటి చిల్లర పార్టీ ఇంకోటి లేదని, అందుకే సీబీఐ విచారణ జరపాలని బీజేపీ డిమాండ్ చేస్తోందన్నారు. కేసీఆర్ కుటుంబం ఫోన్ ట్యాపింగ్ తో రాజకీయ లబ్ధి పొందాలనుకుంటే%ూ% ట్యాపింగ్ చేసిన అధికారులు దానిని ఆసరాగా చేసుకుని ట్యాపింగ్ ద్వారా బెదిరించి డబ్బులు దండుకున్నారని ఆరోపించారు. ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావు వంటి దుర్మార్గులు మా పార్టీ నాయకుల ఫోన్లను ట్యాపింగ్ చేయడంతోపాటు కార్యకర్తలను రాచిరంపాన పెట్టారని తెలిపారు.

**కాంగ్రెస్ కు ప్రధానమంత్రి అభ్యర్థిని ప్రకటించే దమ్ముందా :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయలేదు.. కానీ మళ్లీ 'పాంచ్ న్యాయ్' పేరుతో మేనిఫెస్టోను విడుదల చేసి మరోసారి ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమైందన్నారు బండి సంజయ్. జనజాతర సభ నిర్వహిస్తున్న కాంగ్రెస్ కు ప్రధాని అభ్యర్థిని ప్రకటించే దమ్ముందా? అని ప్రశ్నించారు. ఐఎన్డీఐఏ కూటమి కుక్కలు చింపిన విస్తరిలా మారిందని, నితీష్ కుమార్, మమతా బెనర్జీ వంటి వారంతా కూటమిని వీడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నేతలకు నిజంగా దమ్ముంటే తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల్లో ఇచ్చిన మేనిఫెస్టోలోని ఎన్ని హామీలను అమలు చేశారో చెప్పే దమ్ముందా? తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయలేకపోయారో... సమాధానం చెప్పాలి? వాటిని అమలు చేయలేకపోయినందుకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఉపాధి హామీ పనులను సందర్శించిన ఎంపిడిఓ



**అక్షర విజేత పిట్లం :**
పిట్లం మండలం రాంపూర్(కలన్) గ్రామంలోని హరితహారం నర్సరీ మరియు గౌరారం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం పిట్లం మండల ఎంపీడీవో కమలాకర్,ఎంపీవో బ్రహ్మం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అంజా గౌడ్,రాంపూర్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శతాబ్ది వృద్ధురాలు మృతి

**-మాజీ జెడ్పిటిసి సభ్యునికి మాతృవియోగం**



**అక్షర విజేత కామారెడ్డి బ్యూరో :**
కామారెడ్డి జిల్లా బీర్కూరు మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన ,,భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటి సభ్యులు ద్రోణవల్లి సతీష్ కు మాతృవియోగం కలిగింది. .ద్రోణవల్లి సతీష్ మాతృమూర్తి కస్తూరి శనివారం సాయంత్రం కన్నుమూశారు .ఆమె వయసు 107 సంవత్సరాలు.. కస్తూరికి నలుగురు కూతుర్లు, ఇద్దరు కుమారులు ఉన్నారు .పెద్ద కుమారుడు మార్కెట్ కమిటీ చైర్మన్గా వివిధ పదవులు చేపట్టారు .ద్రోణవల్లి సతీష్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ,,మాజీ జెడ్పిటిసి సభ్యులుగా,, బాన్సువాడ నియోజకవర్గ వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి ,,1995 నుంచి కుడి భుజంగా. పనిచేస్తున్నారు సతీష్ తల్లి చనిపోయిన వార్త వినగానే బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మల్లాపూర్ గ్రామానికి వచ్చి సంతాపం వ్యక్తం చేశారు.. కస్తూరి మృతి పట్ల యావత్ బాన్స్వాడ నియోజకవర్గ దిబ్బంతి వ్యక్తం చేశారు.. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,,మాజీ మంత్రి మాండవ వెంకటేశ్వరరావు ,,సతీష్ తల్లి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.. ఆదివారం ఉదయం అంత్యక్రియలు చేయడానికి కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# మీసాల రామన్న కార్యాలయాన్ని సందర్శించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**-ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను ఘనంగా సన్మానించిన మీసాల రామన్న**
**-పార్లమెంటులో బిఆర్ఎస్ జండా ఎగరడానికి ప్రతి ఒక్కరు సహకరించాలి ఆర్ ఎస్ పి**



**అక్షర విజేత చిన్నంబావి :**
మీసాల రామన్న రికార్డింగ్ స్టూడియో,తెలంగాణ దండోరా కార్యాలయాన్ని,నాగర్ కర్నూల్ పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ సందర్శించారు.మొట్టమొదటిసారి తెలంగాణ దండోరా కార్యాలయాన్నికి వచ్చిన ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ను తెలంగాణ దండోరా,తెలంగాణ జానపద కళాకారులతో కలిసి మీసాల రామన్న శాలువతో ఘనంగా సన్మానం చేశారు.
తదనంతరం నాగర్ కర్నూల్ పార్లమెంటు రాజకీయాల గురించి,వివిధ అంశాల గురించి చర్చించినట్లు మీసాల రామన్న తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అయిన తనను భారీ మెజారిటీతో గెలిపించాలని, తెలంగాణ దండోరా నాయకులను ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అభిలాష్ రావు,బ్రహ్మయ్య,తెలంగాణ దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మూరి రాములు మాదిగ,రాష్ట్ర కార్యదర్శి మంతటి గోపి మాదిగ,తెలంగాణ దండోరా రాష్ట్రం ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు,నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బోల్లె విష్ణు మాదిగ, జిల్లానాయకులు దర్శనాల సాయికుమార్, కొల్లాపూర్ తాలూకా అధ్యక్షుడు రాజగోపాల్,శ్రావణి, శిరీష,ప్రవళిక,మరియు తెలంగాణ దండోరా జిల్లా,తాలూకా,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డీడీలు కట్టుకొని లబ్ధిదారులను మోసం చేసిన బారాస నాయకులు

**-పార్టీలకు అతీతంగా డీడీలు ఇప్పిస్తాం**
**-మండల కురువ యాదవ సంఘం నాయకులు రాంపండు**



**అక్షర విజేత దేవరకద్ర :**
దేవరకద్ర మండలంలో గత ప్రభుత్వంలో రెండో విడతలో గొర్రెల కోసమని లబ్ధిదారులు వద్ద డీడీలు కట్టుకొని ఇప్పుడు లబ్ధిదారులనే బారాస నాయకులు మోసం చేశారని మండల కురువ యాదవ సంఘం నాయకులు రాంపండు, జవహర్ అన్నారు. శనివారము మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అసలైన లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ కాలేదని కేవలం వారు పార్టీ కార్యకర్తలకు గొర్రెలు మంజూరైనట్లు వారు తెలిపారు. గొర్రెల కోసం లబ్ధిదారులు కట్టిన డీడీలు కాంగ్రెస్ పార్టీలో చేరితేనే ఇస్తామని చెప్పడం ఇందులో ఎలాంటి నిజం లేదని కాంగ్రెస్ పార్టీ ఎదుగుతున్న చూసి ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి యాదవులు పార్టీలోకి వస్తున్నారని వారు తెలిపారు. జిల్లా అధ్యక్షులు చేసిన ఆరోపణలో ఎలాంటి నిజం లేదని వారు తెలిపారు. పార్టీలకు అతీతంగానే ఎన్నికల కోడ్ అయిపోయిన తర్వాత గొర్రెల కోసం కట్టిన డీడీలు వాపసు ఇప్పించే బాధ్యత మాదేనని వారు తెలిపారు. గొర్రెల పంపిణీ వ్యవహారంలో బారస హయంలో నే ఎక్కువ అవినీతి జరిగిందని వారు ఆరోపించారు. ఇప్పటినుంచి అయినా బారాస నాయకులు తప్పుడు ఆరోపణ లు చేయడం మానుకోవాలని లబ్ధిదారులకు పూర్తిగా సహకరించాలని వారు కోరారు. ఇచ్చిన మాటకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని వారన్నారు. ఈ సమావేశంలో రాము రవి పెద్దన్న చంద్రమౌళి నరసింహులు మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపిని ఓడించండి సిపిఎంని గెలిపించండి

**-పోరాడే నాయకుడు జహంగీర్**
**- గెలిస్తే భువనగిరి పార్లమెంటు నియోజవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాడు**
**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి**



**అక్షర విజేత, కొమురవెల్లి:**
కొమురవెల్లి కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో కులాల మధ్య మతాల మధ్య వైశ్యామ్యాలు రెచ్చగొట్టి పార్లమెంట్ ఎన్నికలలో మరోసారి గెలవాలని ప్రయత్నం చేస్తుందని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు.
ఈరోజు కొమరవెల్లి మండలం రామ్ సాగర్ గ్రామంలో రామ్ సాగర్ తాజా మాజీ సర్పంచ్ తాడురీ రవీందర్ అధ్యక్షతన జరిగిన గ్రామ పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలు కాలంలో ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటు పరం చేస్తూ ప్రజలపై భారాల మోపుతూ దేశ సమైక్యత సమగ్రతను దెబ్బతీస్తూ భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని దేశవ్యాప్తంగా చిత్తుచిత్తుగా ఓడించాలని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థి గెలిస్తే ఈ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటిని కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా అమ్మేస్తున్నారని అన్నారు దేశంలో ప్రభుత్వ రంగం కాపాడాలంటే బిజెపిని ఓడించాలని తెలియజేశారు. బిజెపి అధికారం చేపట్టిన ఈ 10 సంవత్సరాలు కాలంలో దళితులు గిరిజనులు మహిళలు అనేక దాడుల గురవుతున్నారని వారి పైన హత్యలు అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వెలిబుచ్చారు. బిజెపి అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాల ఫలితంగా విపరీతమైన ధరలు పెరిగి నిత్యవసర వస్తువుల ధరలు సామాన్య ప్రజలు కొనే పరిస్థితి లేదని దేశంలో రోజురోజుకు ఆకలి దరిద్రం పెరిగిపోతుందని ప్రజలలో కొనుగోలు శక్తి తగ్గిందని అన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం అవినీతిని చట్టబద్ధత చేసిందని అవినీతి చేసిన వారు బిజెపిలో చేరితే నీతిమంతులవుతున్నారని ఇది ఎట్లా కరెక్టే అని ప్రశ్నించారు బిజెపికి వ్యతిరేకంగా మాట్లాడే వారిని ప్రతిపక్ష పార్టీల నాయకులను టార్గెట్ చేసి కేసులు పెడుతున్నారని ఆయన అన్నారు. ఇలాంటి పార్టీకి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పి ఓడించి సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్, అరుణ్ కుమార్, నాయకులు తాడూరు మల్లేశం, నీల బిక్షపతి, తాడూరు నరేష్, దాసరి మహేష్, చింతల శ్రీనివాస్, తాడూరు భరత్ కుమార్, శోభ, కిష్టవ, రాజు, విక్రమ్, చంద్రకళ, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్బవా దినోత్సవం



**అక్షర విజేత పరిగి :**
బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బీజేపీ దోమ మండల అధ్యక్షులు దొంగ ఎంకేపల్లి శేరి రాంరెడ్డి ఇంటిపై పార్టీ జెండాను ఎగరేసి, మిఠాయిలు తినిపించు కున్నారు అలాగే పార్టీ వ్యవస్థాపక నాయకులకు నివాళు లు అర్పిస్తూ ప్రజలందరూ కూడా బీజేపీ పార్టీ కి ఓటు వేయాలని విజ్ఞప్తి చేసారు, ఈ రోజు యావత్ భారతదేశ%శీ% ఇ%శీ%త సుబక్షంగా ఉందంటే అది కేవలం ప్రధాని మోడీ వల్లనే సాధ్యం అన్నారు, కాంగ్రెస్ పాలనలో జరిగిన ఎన్నో బాంబు బ్లాంట్స్, ఈ రోజు మోడీ ప్రభుత్వం లో జరగలేవంటే అది దేశ రక్షణ కోసం మోడీ తీసుకున్న కఠినమైన నిర్ణయమే అన్నారు. ఈ రోజు ప్రపంచ దేశాలన్ని మోడీని అభినందిస్తుంటే మన దేశమలో మాత్రం మోడీని విమర్శచించడం సిగ్గు చేటు అన్నారు, ఈ రోజు బీజేపీ పార్టీ ఒక హిందూ మాతతత్వ పార్టీ అంటున్నారు నిజంగానే బిజెపి మత తత్వ పార్టీ అయితే, ఈ రోజు భారతదేశంలో ఇంకో పార్టీ పుట్టేది కాదంన్నారు. లిఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కిసాన్ మోర్చా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు శేరి కిష్టారెడ్డి, మాజీ మాడల్ కార్యదర్శి దమి నర్సిములు,బిజెపి సీనియర్ నాయకులు పుట్టి బీమయ్య అశోక్ పులిందర్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

# రైతులకి 25వేల నష్టపరిహారం చెల్లించాలి

**- జడ్పీచైర్మన్ పుట్ట మధుకర్**



**అక్షరవిజేత మంథని :**
అబద్దపు పునాదులపై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలు ఆశలతో బతుకాలన్నదే కాంగ్రెస్ ఉద్దేశ్యం చీకటి మోసానికి నిలువెత్తు నిదర్శం కాంగ్రెస్ పార్టీ రైతులు కన్నీరు పెట్టుకుంటే పట్టించుకోని ప్రభుత్వం వరదలు వచ్చిన రోజుల్లోనే వానలు పడలేదని కర్ణాటక తెలంగాణను మోసం చేసినట్లే దేశాన్ని మోసం చేసారని ఆదుకున్న ప్రభుత్వాన్ని పక్కన పెట్టి రైతులు గోసపడుతున్నారని రైతు నిరసన దీక్షలో జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు . అనేక హామీలు ఉచిత పథకాల పేరు చెప్పిన కాంగ్రెస్ అబద్ధపు పునాదులపై అధికారంలోకి వచ్చిందని
బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పిలుపులో బాగంగా శనివారం మంథని ప్రధాన చౌరస్తాలో ఈ యాసంగి సీజన్ నుండే ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలని పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ రైతన్నలకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ నిరసన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 76ఏండ్ల స్వాతంత్ర్యంలో అగ్రబాగాన పరిపాలన అందించిన కాంగ్రెస్ ఆనాటి నుంచి ఈనాటి వరకు అబద్దాలు, మోసాలతో అధికారంలోకి వచ్చి దేశాన్ని చీకట్లోకి నెట్టివేసిందన్నారు. పథకాల ఆశ చూపి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అదే ఆశలో ప్రజలు బతుకాలన్నదే కాంగ్రెస్ ఉద్దేశ్యమని ఆయన అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం పెరిగి అనేక విధాలుగా ముందుకు సాగుతున్న క్రమంలో సైతం కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఏదో ఒక రూపంలో మోసం చేస్తూనే వస్తుందన్నారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్కు మద్దతు తెలిపిన కమ్యూనిస్టులు, ప్రజాస్వామ్య వాదులు ఈనాడు ప్రభుత్వ విధానాలను చూసి బిత్తెర పోతున్నారని, వారి పరిస్థితి కుడిదిలో పడ్డ ఎలుకలా తయారైందన్నారు. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉద్యమాన్ని ముందుకు తీసుకెల్లి తెలంగాణా సాధించిన మాజీ సీఎం కేసీఆర్ను ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నానా దుర్భాషలాడాడని, కనీసం వయస్సు, హెూదాకు కూడా గౌరవం ఇవ్వడంలేదన్నారు. ఆనాడు రెండు పంటలకు రైతుబంధు ఇస్తున్నారు మూడో పంటకు ఇవ్వరా అని ఎగతాలి చేసి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఈనాడు ఒక్క పంటకు కూడా సరిగ్గా రైతుబంధు ఇవ్వలేదని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గంలో సాగునీరు లేక పంటలు ఎండిపోయి రైతులు కన్నీరు పెట్టుకుంటుంటే స్థానిక ఎమ్మెల్యే మాత్రం పట్టించుకోవడం లేదని, గత జూలై అగస్టు మాసాల్లో బారీ వర్షాలు కురిసి వరదలు వచ్చిన విషయాన్ని మరిచి అసలు వర్షాలు కురియలేదని చెబుతున్నాడని విమర్శించారు. తాము వాతావరణశాఖ నుంచి రిపోర్టు తెప్పించి చూపించినా స్థానిక ఎమ్మెల్యే మాత్రం వర్షాలు పడలేదంటూ మభ్యపెడుతున్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. వరదలు వచ్చిన రోజుల్లోనే వానలు కురియలేదని బుకాయించడం సిగ్గు చేటు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కర్ణాటక వాసులు తాము మోసపోయి గోసపడుతున్నాయని కాంగ్రెస్ పార్టీవి అబద్దాల హమీలను మొత్తుకున్నా తెలంగాణ ప్రజలు పట్టించుకోలేదని అన్నారు. కర్ణాటక, తెలంగాణను కాంగ్రెస్ పార్టీ ఎలా మోసం చేసిందో అదే రీతిలో పార్లమెంట్ ఎన్నికల్లో దేశాన్ని మోసం చేయాలని చూస్తుందని అన్నారు. ఈనాడు రైతులు పంటలు ఎండిపోయి ఏడుస్తుంటే ముఖ్యమంత్రి ఐపీఎల్ మ్యాచ్లు చూస్తున్నాడని ఆయన విమర్శించారు. కనీసం కాలువల ద్వారా సాగునీరు అందించాలని ఆలోచన చేయడం లేదని, మంథని ప్రాంతంలోని నాయకులు మాత్రం వంతుల వారిగా కమీషన్ల కోసం తిరుగుతున్నారని ఆయన ఆరోపించారు. రైతులు ఇలాంటి ఇబ్బందులు పడితేనే మళ్లీ ఎన్నికల్లో తమ మాట వింటారని కాంగ్రెస్ పార్టీ బావిస్తోందని అన్నారు. అన్ని ఇచ్చి ఆదుకున్న ప్రభుత్వాన్ని పక్కన పెట్టి మోసం చేసే కాంగ్రెస్కు అధికారం ఇవ్వబట్టే రైతులు గోసపడుతున్నారని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు రైతులు ఆలోచన చేయాలని, కాంగ్రెస్ మోసం, అబద్దాలను అర్థం చేసుకోవాలని ఆయన హితవు పలికారు. రైతులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని మాజీ ఎమ్మెల్యే జడ్పీ చైర్మన్ పుట్టమాధుకర్ స్పష్టం చేశారు.

# మరిపెడ లో బీఆర్ఎస్ రైతు దీక్ష



**అక్షర విజేత మరిపెడ :**
కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు వరి పంటలు ఎండుతున్నాయి నీరు లేక ఎండిన పంటలకు నష్టపరిహారం, క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలని, వీటితో పాటుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రాల్లో దీక్షలు చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు. రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన అల్లకల్లోలంగా ఉందని, వ్యవసాయరంగం అస్తవ్యస్థంగా మారిందని ఆరోపించారు. కనీస అవగాహన లేకుండా రాష్ట్ర ప్రభుత్వం పరిపాలిస్తుందని విమర్శించారు. నీరు అందించలేకపోతున్నారని డోర్నకల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రుణాలు చెల్లించాలని, పంటలకు నీరు అందించాలని రెడ్యా నాయక్ డిమాండ్ చేశారు. రైతు బీమా, రైతు బంధు, నిరుద్యోగ భృతి, క్వింటాల్కు రూ.500బోనస్ పథకాలన్నీంటిని కాంగ్రెస్ అమలు చేయాలని రెడ్యా నాయక్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా శనివారం మరిపెడ మున్సిపల్ కేంద్రం లో బీఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు కార్యాలయంలో రైతు నిరసన దీక్ష చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరుణ రాంబాబు , జడ్పిటిసి శారద రవీందర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ సింధూర రవికుమార్, నూకల వెంకటేశ్వర రెడ్డి ,మాజీ ఓడిఎమ్ఎస్ కుడితి మహేందర్ రెడ్డి, పిచ్చిరెడ్డి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుబులోత్ రవి నాయక్, బుచ్చిరెడ్డి ,డోర్నకల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, బిఅర్ఎస్ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నాయకుడు సంతోష్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**
బిజెపి యువమోర్చా రాష్ట్ర కమిటీలో నిజామాబాద్ జిల్లా వాసికి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సంతోష్ కు స్థానం దక్కింది. ఈ మేరకు శనివారం బీజేపీ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సేవేళ్ళ మహేందర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సంతోష్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేవారు. ఈ సందర్భంగా నాయకుడు సంతోష్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో నే కాకుండా భవిష్యత్తులో కూడా పార్టీని బలోపేతం చేసే విధంగా అదేవిధంగా తెలంగాణలోని అన్ని పార్లమెంట్ స్థానాల్లో బిజెపి అధికారం లోకి వచ్చే విధంగా తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. పార్టీ అధిష్టానం అలాగే యువమోర్చాను బలోపేతం చేసి కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వం బలపరిచేలా అందరి కృషితో ముందుకు వెళ్తానని అన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన వంటేరు ప్రతాపరెడ్డి



**అక్షర విజేత కొండపాక :**
శనివారం కొండపాక మండలంలోని పలువురు భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులను మరియు కార్యకర్తలను మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ తో కలిసి మాజీ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ లివంటేరు ప్రతాపరెడ్డి పరామర్శించడం జరిగింది. రాంపల్లి గ్రామంలో రైతు విభాగం అధ్యక్షులు కానుగంటి రాజిరెడ్డి తల్లి గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా శనివారం రోజు రాజిరెడ్డి గారిని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. రాంపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎలుక రాజిరెడ్డి భార్య వైరల్ ఫీవర్ తో చికిత్స పొంది ఇంటికి రాగా వారిని పరామర్శించడం జరిగింది. సిరిసినగండ్ల గ్రామంలో మాజీ సర్పంచ్ రాజగిరి శ్రీనివాస్ ఇటీవల గుండె ఆపరేషన్ కాగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిలను తెలుసుకోవడం జరిగింది. తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో వార్డు సభ్యులు ఎర్రగోళ్ల బాలయ్య తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పిస్క అమరేందర్, చిట్కుల్ సురేందర్ రెడ్డి, %వీణ%. అహ్మద్, ఎలక రాజిరెడ్డి, చెంది మల్లికార్జున్, గూడెపు సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి, రాములు, వీరేశం, శ్రీనివాస్, కాశిరెడ్డి మహిపాల్ రెడ్డి, సున్నం భాస్కర్, సాదుపల్లి కనకసేన, వంగ శ్రీనివాస్, పాండు గౌడ్ ,పాశం కనుకయ్య, యాదగిరి, బాలరాజ్, భూములు, నర్సింలు, కొమ్ము స్వామి, పల్లె బాబు, గుర్రాల రాజు, రాకేష్ గౌడ్, దత్తు మొదలైన వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# శంకర్ పల్లి - వికారాబాద్ గుంతల రోడ్డుకు మోక్షం ఎప్పుడో

- ప్రభుత్వ మారిన అధికారులలో ఏమాత్రం మార్పు లేదు
- పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు.
- ప్రజల సమస్యలు గాలికి వదిలేసి, సొంత ప్రయోజనాల దిశగా రాజకీయ నాయకులు



**అక్షరవిజేత, శంకర్ పల్లి :**
శంకర్ పల్లి నుండి వికారాబాద్, మోమిన్పేట్ వెళ్లే రోడ్డు గుంతల మయమై ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ఆర్ అండ్ బి అధికారులు, రాజకీయ నాయకులు ఏమాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు. మండల పరిధిలోని మహాలింగాపురం గ్రామ శివారు నుండి మైతాప్ ఖాన్ గూడ వరకు రోడ్డు పూర్తిగా అడుగడుగున గుంతల మయంగా మారింది. ఈ రోడ్డు వెంబడి ప్రయాణించాలంటేనే వాహనదారులు జంకుతున్నారు. ఈ గుంతల మయమైన రోడ్డులో ఇప్పటికే ఎన్నో ప్రమాదాలు సంభవించాయి. కొన్నిసార్లు ప్రాణాలు పోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. రోజు వందలాది మంది ప్రయాణించే ఈ రోడ్డును అధికారులు, నాయకులు పట్టించుకోకపోవడం విడ్డూరం. శంకర్ పల్లి నుండి వికారాబాద్, మోమిన్ పెట్ వైపు వెళ్లాలంటే ఈ రోడ్డు ఒకటే మార్గం. ఏళ్లు గడుస్తున్నాయి తప్ప ఈ రోడ్డును బాగు చేసే నాథుడు లేడు. ఈ గుంతల మయమైన రోడ్డును పట్టించుకోవాల్సిన ఆర్ అండ్ బి అధికారులు, రాజకీయ నాయకులు పట్టించుకోపోవడం ఎంతవరకు సమంజసమో మరి వారికే తెలియాలి. నిత్యం వందల మందిని గమ్యస్థానాలకు చేర్చే ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలు, ముఖ్యంగా రైతులు తమ పంటలను హైదరాబాదులోని మార్కెట్ కు చేర్చాలంటే ఇదే రోడ్డు గుండా వెళ్ళవలసి ఉంటుంది. ఈ గుంతల మయమైన రోడ్డులో రైతులు తమ పంటలను తీసుకెళ్లాలంటేనే ఒనికి పోతున్నారు. ఇప్పటికే కూరగాయలను తీసుకెళ్తున్న వాహనాలు ఎన్నోసార్లు ప్రమాదాలకు గురి కావడం జరిగింది. వాహనాలతో పాటు రైతులు తాము పండించిన కూరగాయలను కూడా నష్టపోయిన పరిస్థితులు ఉన్నాయి. నిత్యం ఈ దారి గుండానే వెళ్తున్న రాజకీయ నాయకులకు ఈ గుంతల మయమైన రోడ్డు అనిపించడం లేదా? ఓట్లు వేసే వరకు ప్రజలను దేవుళ్లు అనే నాయకులు, గెలిచాక అదే ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం సిగ్గుచేటు.

ఈ గుంతల మాయమైన రోడ్డు పరిస్థితి చూస్తూ ఉంటే ఆర్ అండ్ బి అధికారులు మొద్దు నిద్రలో ఉన్నట్టు అనిపిస్తుంది. నిత్యం ప్రజలు ప్రయాణం సాగించే రోడ్లను ఎప్పటికప్పుడు పరిశీలీస్తూ, గుంతల మయమైన రోడ్లను మరమ్మత్తులు చేయవలసిన ఆర్ అండ్ బి అధికారులు, తమకు ఏమాత్రం సంబంధం లేదన్నట్టు ఈ గుత్తలమయమైన రోడ్డును గాలికి వదిలేయడం వారి పనికి నిదర్శనం. నెలలు కాదు సంవత్సరం కాదు ఎన్నో సంవత్సరాలుగా ఈ రోడ్డు గుంతల మయంగానే ఉంటుంది. అదే గుంతల మయమైన రోడ్డులో నిత్యం ప్రజలు, ఆర్టీసీ బస్సులు, రైతులు ప్రయాణం కొనసాగినస్తా ప్రమాదాలు గురైనప్పటికీ, ఎన్నిసార్లు ప్రయాణికులు మరియు స్థానికులు ఎమ్మెల్యేలకు, రాజకీయ నాయకులకు మొరపెట్టుకున్నప్పటికీ ఫలితం లేకపోయింది. ఓట్లేసి గెలిపించిన ప్రజల సమస్యలు పట్టించుకోవాల్సిన నాయకులు ప్రజల సమస్యలను గాలికి వదిలేసి వారి సొంత ప్రయోజనం దిశగా అడుగులు వేయడం బాధాకరం. శంకర్ పల్లి నుండి వికారాబాద్, మోమిన్ పెట్ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సు డ్రైవర్లు, నిత్యం కూరగాయలను ఈ రోడ్డు గుండా తరలించే రైతులను గాని అడిగితే తెలుస్తుంది. ఈ గుంతలమాయమైన రోడ్లో ప్రయాణం ఏ విధంగా ఉంటుందో అని. ఏదో ఒకచోట ఒకటి రెండు గుంతలు ఉంటే చూసి వాహనం నడపవచ్చు కానీ ఈ రోడ్డు మహాలింగాపురం గ్రామ శివారు నుండి మైతాఫ్ ఖాన్ గూడ వరకు దాదాపు మూడు కిలోమీటర్ల మీరా పూర్తిగా గుంతలే. కొన్నిసార్లు గుంతలలో పడి వాహనాలు బ్రేక్ డౌన్ ఆయన సందర్భాలు ఉన్నాయి. ప్రజలను ఓట్ల కోసం తప్ప వారి సమస్యలను ఏమాత్రం పట్టించుకోని స్థానిక రాజకీయ నాయకులు. ప్రభుత్వాలు మారుతున్నాయి, నాయకులు పార్టీలు మారుతున్నారు కానీ ఈ గుంతల మయమైన రోడ్డు మాత్రం మారడం లేదు. ఎన్నిసార్లు ఈ గుంతలమయమైన రోడ్డు పరిస్థితి గురించి పత్రికల్లో ప్రచురించినప్పటికీ అటు ఆర్ అండ్ బి అధికారుల నుంచి గాని, ఇటు రాజకీయ నాయకుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం విడ్డూరం. ఇప్పటికైనా సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి ఈ గుంతలమయమైన రోడ్డుకు తగిన విధంగా శాశ్వత మరమ్మత్తులు చేయాల్సిందిగా వాహనదారులు స్థానికులు కోరుతున్నారు.

# పాఠశాల ఆదర్శ కమిటీలు కీలకం

-పాఠశాలలో మౌలిక సదుపాయాలపై నివేదిక ఇవ్వాలి
-రెండు నెలల్లో పనులు పూర్తి
-ఎంపీడీఓ విశ్వప్రసాద్



**అక్షర విజేత, తాండూర్ :**
తాండూర్ మండలం ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు కీలకమని ఎంపీడీఓ విశ్వప్రసాద్ అన్నారు. శనివారం ఎంపిటీఓ కార్యాలయంలో ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామ మహిళలు సంఘం అధ్యక్షురాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గతంలో ఉన్న పాఠశాలలో ఎస్ ఎంసి కమిటీలను ప్రభుత్వం రద్దు చేసింది అన్నారు. నూతనంగా పాఠశాల హెచ్ఎం కన్వీనర్ ,ఆయా గ్రామంలో ఉన్న గ్రామ సంఘం అధ్యక్షురాలు చైర్మన్గా చైర్మన్ గా వ్యవహరిస్తారని చెప్పారు .అలాగే ఒక్క తరగతి గది నుంచి విద్యార్థుల తల్లులు ముగ్గురిని కమిటీలో తీసుకున్నారని చెప్పారు కమిటీల లో మొత్తం మహిళలే ఉంటున్నారని. కమిటీ కమిటీ ఉద్దేశం ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు మైనర్ రిపేరింగ్ కరెంటు సమస్యలు పాత పనులు మరమ్మతులు నూతనంగా పాఠశాలలో సౌకర్యాలు కనిపిస్తామని చెప్పారు.మండలంలో మొత్తం 45 పాఠశాలలు ఉన్నాయి వేసవి సెలవులు ముగిసిన లోపు పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. పాఠశాల హెచ్ ఎం మహిళా అధ్యక్షురాలు పేరుతో వెంటనే బ్యాంకులో జాయింట్ అకౌంట్ ఖాతా తెరవాలని సూచించారు. జూన్ లో మౌలిక సదుపాయాలు కల్పించడం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలదే కీలకమని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలములోని స్పెషల్ ఆఫీసర్ ఎం ఏ సత్తార్ , ఏ పీ ఎం ఆనంద్ ,హెచ్ఎం లతో మహిళ అధ్యక్షురాలు పాల్గొన్నారు

# రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం

-గడ్డం కుటుంబానికి పోటీ చేసే అర్హత లేదు
-ఇన్నిరోజులైన క్యాంపు ఆఫీస్ గడప తొక్కని ఎమ్మెల్యే వినోద్
-వినోద్ గెలుపుతో నియోజకవర్గంలో చీకటి రోజులు
-మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వ్యాఖ్యలు



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:**
అధికారంలోకి వచ్చి 100 రోజులు దాటిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య అన్నారు. బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసీ ఏరియాలో గల పార్టీ కార్యాలయంలో దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో వరి ధాన్యానికి ఈ యాసంగి సీజన్ నుండి రైతులకు క్వింటలుకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నిరసన తెలిపారు. నిరసనలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మెన్ బత్తుల సుదర్శన్, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు నూనెటి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రేవెల్లి విజయ్ కుమార్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీ లు, ఎంపీపీ లు, ఎంపీటీసీ లు, మాజీ సర్పంచులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఏర్పడ్డ తొమ్మిది రోజుల్లో రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి ప్రగల్బాలు పలికి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు మరిచాడని విమర్శించారు. ఎన్నికలలో రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని, అందులో భాగంగా రైతు భరోసా కింద రైతులకు 15 వేల రూపాయల పెట్టుబడి సహాయం చేస్తామని, రైతులతో పాటు కౌలు రైతులకు సైతం పదిహేను వేలు ఇస్తామని చెప్పి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదని అన్నారు. దాంతో పాటుగా రైతు బీమా పది లక్షలు, ఐదు వందల రూపాయల బోనస్ ఇస్తానని చెప్పి ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చి 100 రోజులు దాటిన రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయకుండా రైతుల నోట్లో మట్టి కొట్టారని మాజీ ఎమ్మెల్యే అన్నారు. కళ్యాణ లక్ష్మి పెంపు వృద్ధులకు పెన్షన్ పెంపు, ప్రతి మహిళకు రెండు వేల ఐదువందల రూపాయలు, విద్యార్థినులకు స్కూటీలు ఇలాంటి అనేక హామీలను ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోయిందన్నారు. రైతులకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలు చేసేంతవరకు బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఉండి పోరాడుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో

**గడ్డం కుటుంబానికి పోటీ చేసే అర్హత లేదు :**
నిరసనలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య గడ్డం కుటుంబం పై తీవ్ర విమర్శలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కేసీఆర్ కుటుంబ పాలన సాగిస్తున్నారని పదే పదే విమర్శించిన చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తాను తన సోదరుడు ఇద్దరు ఎమ్మెల్యేలుగా ఉండగా పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ తన కొడుకుకు ఎలా ఇప్పించుకున్నాడని ఆయన ప్రశ్నించినా ప్రశ్నించారు. జిల్లాలో గడ్డం కుటుంబ సభ్యులు చేస్తున్నది కుటుంబ పాలన కాదని ఆయన ప్రశ్నించారు. అల్లం పార్లమెంట్ సెగ్మెంట్లో కాంగ్రెస్ పార్టీ తరపున అనేకమంది దళితులు పోరాడగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి గడ్డం కుటుంబంలోని వ్యక్తులు మాత్రమే దళితులుగా కనిపిస్తున్నారా అని అన్నారు. గడ్డం వంశి సింగరేణిలో లక్ష మందికి తన తాత ఉద్యోగాలు పెట్టించాడని చెబుతుండడం హాస్యాస్పదంగా ఉందని, ఒక గనుక సమయంలో సింగరేణిలో లక్ష అరవై వేల మంది ఉద్యోగులు ఉండగా వీరి తాత లక్ష మందికి ఎలా ఉద్యోగాలు పెట్టించాడో తెలపాలని ఆయన అన్నారు. ఇలాంటి కళ్ళే బుల్లి మాటలు నమ్మేందుకు జనం సిద్ధంగా లేరని ఆయన పేర్కొన్నారు.

**ఎమ్మెల్యే వినోద్ పై విమర్శలు చేసిన మాజీ ఎమ్మెల్యే:**
ఎమ్మెల్యేగా గెలిచి నాలుగు నెలలు అవుతున్న ఏ ఒక్క రోజు కూడా ఎమ్మెల్యే వినోద్ బెల్లంపల్లిలో నిద్రించింది లేదని మాజీ ఎమ్మెల్యే చిన్నయ్య అన్నారు ఎన్నికల ముందు తాను స్థానికంగా ఉండి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని కుటుంబ సభ్యులతో సైతం చెప్పించి బాండ్ సైతం రాసిచ్చిన ఎమ్మెల్యే గెలిచి వంద రోజులు దాటిన ఇప్పటివరకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్, కడప తొక్కింది లేదని అన్నారు. తన హయాంలో కూరగాయల మార్కెట్ కు నిధులు తెప్పించి పూర్తిచేస్తే వాటిని ఇంతవరకు కూరగాయల వ్యాపారులకు ఎందుకు కేటాయించడం లేదని ప్రశ్నించారు. వారు ఎండలో కూర్చొని కూరగాయలు అమ్ముతున్నారని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే వినోద్ గెలుపుతో నియోజకవర్గంలో చీకటి రోజులు వచ్చాయని ఆయన అన్నారు.

# అధికారులు, ప్రజాప్రతినిధులు ఎన్నికల కోడ్ ను పాటించాలి






**అక్షర విజేత సిద్దిపేట :**
ఈ కార్యక్రమం లో ఎలక్షన్ కోడ్ ను దృష్టిలో పెట్టుకొని కేవలం ప్రజలకు అత్యవసరమైన అమలులో ఉన్న వివిధ పథకాల ప్రగతి పై మాత్రమే చర్చించాలని జడ్పీ చైర్ పర్సన్ సభకు తెలియజేయగా.. వ్యవసాయం, త్రాగునీరు సరఫరా, విద్యుత్తు, గ్రామీణ అభివృద్ధి, పౌరసరఫరాలు, పంచాయతీ, ఉద్యానవనం మరియు వైద్య, ఆరోగ్య శాఖల పై చర్చించి ప్రజా అవసరాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ఆయా శాఖల ద్వారా ప్రజావాసరాలను తీర్చాలని సభ్యులు కోరారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ రోజారాధాకృష్ణశర్మ మాట్లాడుతూ ఏసంగీకాలంలో ఎండిపోయిన వరి, మొక్కజొన్న పంటలకు నష్టపరిహారం అందేలా అధికారులు ప్రభుత్వానికి నివేదిక అందించాలని, ఎండాకాలంలో త్రాగునీటి కొరత రాకుండా మిషన్ భగీరథ అధికారులు పగడ్బందీగా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా ప్రాబ్లం వస్తే ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేయాలని, గృహ అవసరాలకు మరియు వ్యవసాయ అవసరాలకు ఇబ్బంది కాకుండా విద్యుత్ సరఫరా చేయాలని, హరితహారం మొక్కలు ఎండిపోకుండా రెగ్యులర్ గా నీరు అందించాలని, రైతులకు ఇబ్బంది కలగకుండా ఏసంగీకాలం పంటల ధాన్యము కొనుగోలు చేయాలని, ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ తలుగకుండా పని ప్రాంతాలలో అవసరమైన ఏర్పాటు చేయాలని, సర్పంచులు లేనందున గ్రామాల్లో శానిటేషన్ కార్యక్రమాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా వడదెబ్బతో జిల్లాలో ఏ ఒక్కరూ మరణించకుండా ప్రజలను అప్రమత్తం చేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి మాట్లాడుతూ జిల్లాలో ఎండాకాలంలో త్రాగునీటి ఇబ్బంది రాకుండా నెల రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అవసరమైన చిన్నచిన్న మరమ్మత్తులను పూర్తి చేసి వాటర్ సోర్సెస్ ను రిస్టోర్ చేశామని, అవసరాన్ని బట్టి స్థానిక రిసోర్స్ వాడుకుంటామని తెలిపారు. ఎక్కడైనా త్రాగునీటి సమస్య తలెత్తితే కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 24 గంటలు పనిచేసే 230000 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి చెప్తే వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. ఏసంగీకాలంలో పండిన వరి పంటను కొనుగోలు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని వసతులను సమకూర్చిన 418 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయంగా మిగిలిన సన్నవర్ విత్తనాలను రాష్ట్ర ప్రభుత్వ అనుమతి రాగానే కొనుగోలు చేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. ఈసారి వరిధాన్యం కొనుగోలులో రైతుల ఐరిస్ టెక్నాలజీ ని ఉపయోగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, జడ్పిటిసిలు, ఎంపీపీలు, జెడ్పి కో ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ మండలంలో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అక్షర విజేత, రాయికల్:**
రాయికల్ మండలంలోభూపతిపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షుడు అన్నవేనివేణు భారతీయ జనతాపార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేసిన అనంతరం వేణు మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన దయాల్ చూపిన బాటలో, అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ అద్వానీలు బోధించిన పార్టీ సిద్ధాంతాలు, మన ప్రియతమా ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా నేతృత్వాన, పార్టీ జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా ఆధ్వర్యంలో ప్రతి కార్యకర్త సైనికుడిగా భరతజాతి పునర్నిర్మాణనికై, భారతీయ జనతా పార్టీ వైభవ దీప్తితో కమలరథం సాగుతుందని, ప్రజాఆశీర్వాద బలంతో తెలంగాణలోని సమస్యలను ఎప్పటికప్పుడు కార్యకర్తలు గళముతో ఎండగడుతూ, విజయపథం వైపు నడిపిస్తున్న ప్రతిఒక్క కార్యకర్త కి, నాయకులకు మరియు మద్దతుదారులకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ కేవలం 2 ఎంపీ సీట్లతో మొదలైన పార్టీ ప్రస్థానం నేడు 400 సీట్ల దిశగా దూసుకుపోతుందని, కార్యకర్తలే పార్టీకి బలం,సర్వస్వమని అధికారంలో ఉన్న



లేకున్నా కార్యకర్తలు పార్టీని కన్నతల్లిలా భావించి సిద్ధాంతానికి కట్టుబడి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న పార్టీ కార్యకర్తలకు చేతులెత్తి నమస్కరిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బూత్ అధ్యక్షుడు మంగళారపు రాము, నాయకులు సంకోజి శేఖర్, ఏలేటిరమేష్ రెడ్డి, సంకోజుమహేష్, ఎడ్ల రాజం, గుండోజి రాజేంద్రప్రసాద్, వాసాల రంజిత్, మంత్రి కొమురయ్య, నిమ్మల గంగారెడ్డి, ఏనుగు తిరుపతి రెడ్డి, ఎల్లాల రాజేష్, సోమతిరుపతి, మంగళరపు శివ, బుల్లెరాజశేఖర్, గుండోజిలక్ష్మీనారాయణ, చందా అంజయ్య, కామణి రజన్, కట్టెకుల రాజకుమార్, నిఖిల్ చారి, గుండోజు చంద్రశేఖర్, గుండుజు ముత్యాలు, జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కొండపాక మండలంలోని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి

**అక్షర విజేత కొండపాక :**
మన యొక్క సిద్దిపేట జిల్లాలో గత వారం రోజుల నుంచి దొంగతనాలు బాగా జరుగుతున్నాయి కాబట్టి మీరు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియపరుస్తున్నాము . ఎండాకాలం వచ్చినది కాబట్టి మీ యొక్క ఇంటిలో ఇబ్బంది ఉండటం వలన మీ యొక్క తలుపులు ఓపెన్ చేసి పడుకుంటారు అప్పుడు దొంగలు పడడానికి అవకాశం ఎక్కువ ఉంటది. ఒకవేళ గనుక మీరు బయట పడుకున్నట్లయితే మీకు సంబంధించిన బంగారం గానీ డబ్బులు గానీ విలువైన వస్తువులు ఉంటే వాటిని జాగ్రత్తగా భద్రపరుచుకోండి . మీ విలేజ్లో మీరు ఎవరైనా ఇంటిని తాళం వేసి వేరే విలేజ్ కి వెళ్ళినట్లయితే మీ ఇంట్లోని విలువైన వస్తువులను మీతో పాటు తీసుకెళ్లండి డబ్బులను బ్యాంకులో జమ చేసుకోండి దయచేసి మీ పక్క ఇంటి వారికి మరియు పోలీస్ వారికి తెలియపరచాలి . గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా మీ విలేజ్లో తిరుగుతున్నట్లయితే దయచేసి పోలీసు వారికి తెలియపరచండి . మీ యొక్క విలేజ్ లో మీ గురించి ప్రతి ఒక్కరూ సీసీటీవీ కెమెరా పెట్టుకునే విధంగా చూడాలి . మీరు ఇంటి బయట పడుకునేటప్పుడు మరియు ఇంటి పైన పడుకునేటప్పుడు మీ ఇంటి లాక్ వేసినారా లేదా అనేది జాగ్రత్తగా గమనించగలరు . గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు గనుక మీ విలేజ్ లో బైక్ పైన తిరిగిన తిరుగుతున్నట్లయితే మాకు తెలియపరచండి . అదేవిధంగా గ్రామాలలోని గుడిలలో ఉన్న హుండీలన్నింటిలో ఉన్న డబ్బులను దేవతల వద్ద ఉన్న బంగారు ఆభరణాలు ఏవైనా ఉంటే ఎండాకాలం అయిపోయేంతవరకు జాగ్రత్తగా భద్రపరుచుకోండి ఇది మా కుకునూరు పల్లి పోలీస్ వారి విజ్ఞప్తి పి. శ్రీనివాస్ ఎస్సై కుకునూరు పల్లి 8712667345

## కేంద్రీయ విద్యాలయంలో అదనపు సెక్షన్లు మంజూరు చేయండి

**-కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు లేఖ రాసిన ఎంపీ అర్వింద్**

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**



నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణాన్ని ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ పద్ధతిన ప్రారంభించిన సంగతి తెలిసిందే. గత కొన్నేళ్లుగా నాగారంలోని డైట్ కళాశాలలో తాత్కాలికంగా కొనసాగుతున్న నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయం, భవన నిర్మాణ పనులు పూర్తి చేసుకోవడంతో ఏప్రిల్ ఒకటి నుండి కొత్త భవనంలోకి మారిందని, ప్రస్తుతం ఉన్న తరగతులకు ఒక సెక్షన్ మాత్రమే ఉందని, కావున రెండో సెక్షన్ మంజూరు చేసినట్లయితే మరింత మంది విద్యార్థులకు ఈ విద్యాసంస్థలో విద్యనభ్యసించే అవకాశం ఉంటుందని, కాగా ఈ విషయంపై నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు అర్వింద్ తక్షణమే స్పందించి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధానికి లేఖ రాశారు. ఈ లేఖలో పలు విషయాలను ఆయన ప్రస్తావిస్తూ, ఇటీవలే ఈ కేంద్రీయ విద్యాలయం అన్ని హంగులతో ఉన్న కొత్త భవనంలోనికి మారిందని, పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు, తరగతుల గదులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇటీవలే ఒకటో తరగతిలో ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల అయిందని, గతంలో ఒకటో తరగతిలో 42 సీట్లు ఉండేవని, కానీ ఇవి 32 కు తగ్గించినట్లు నాకు సమాచారం ఉందన్నారు. కేంద్రీయ విద్యాలయంలో ఎంపీ కోట ఉన్నప్పుడే నా యొక్క కార్యాలయానికి 350 వరకు అప్లికేషన్లు వచ్చేవని, ఇలాంటి విద్యాలయాల్లో అడ్మిషన్లకు పెద్ద ఎత్తున డిమాండ్ ఉందన్నారు. సీట్ల పెంపుతో నిజామాబాద్ ప్రాంతవాసులకు ఎంతో లబ్ధిచేరుతుందని ఆయన వివరించారు. నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణం పూర్తయి, అదనపు సెక్షన్ల మంజూరుకు అన్ని అర్హతలు కలిగి ఉందని, కావున రెండో సెక్షన్ నడుపుటకు త్వరితగతిన అధికారులకు ఆదేశాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన లేఖలో కోరారు. కాగా తమ విన్నపానికి తక్షణమే స్పందించి, అంశాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎంపి అర్వింద్ కి విద్యాలయ పేరెంట్స్ కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎన్నికలలో మా వార్డుకు వస్తే అడ్డుకుంటాం



**అక్షర విజేత సిద్దిపేట :**
కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లో చేరిన తర్వాత మా వార్డుకు ఎమ్మెల్యే హరీశ్ రావు ఏమి చేశారో చెప్పాలని, దళిత వార్డులలో దళిత బంధు, డబ్బులు బెడ్ రూమ్ విషయంలో అన్యాయమే జరిగిందని, ఎంపీ ఎన్నికలలో తమ వార్డులో బి ఆర్ ఎస్ అభ్యర్థి, హరీష్ రావు ఎవరు తిరిగిన అడ్డుకుంటామని కాంగ్రెస్ నాయకులు సాకి ఆనంద్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కౌన్సిలర్ సాకి బాల లక్ష్మి తో కలిసి ఆయన మాట్లాడుతూ
కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ గా గెలిచిన తనను హరీశ్ రావు ఇంటికి వచ్చి కండువా కప్పి పార్టీలోకి తీసుకున్నారని, అప్పటినుండి తమ వార్డ్ కు అన్యాయమే జరిగిందని అందుకే తిరిగి సొంత గుటి కాంగ్రెస్ లోకి సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో చేరినట్లు తెలిపారు. గత కౌన్సిలర్ ఎన్నికల్లో బిఆర్ఎస్ లో ఉన్న సాయి ప్రేమ్, సువర్ణ లక్ష్మి లు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయమని ప్రచారం చేశారని, వారికి తమను విమర్శించే నైతిక హక్కు లేదని అన్నారు. హరీశ్ రావు ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో దళితులకు 100 డబుల్ బెడ్ రూములు ఇస్తా అని చెప్పి కేవలం 30 మాత్రమే ఇచ్చాడని, 100 శాతం దళితులు ఉన్న దళిత వార్డులలో నలుగురు ఐదుగురికి మాత్రమే దళిత బంధు ఇచ్చారని, అగ్రవర్ణ కౌన్సిలర్ల వార్డుల్లో మాత్రం ఎక్కువమందికి దళిత బంధు ఇచ్చారని అన్నారు. నెలకు లక్ష రూపాయల ప్రభుత్వ జీతం తీసుకుంటున్న వారి కుటుంబానికి కూడా దళిత బంధు ఇవ్వడం ఎంతవరకు న్యాయమన్నారు. హరీశ్ రావుకు స్థానికంగా ఉన్న నాయకులు కనపడలేదా, జనగామ నుండి వచ్చిన కొండం సంపత్ రెడ్డికి పార్టీ పట్టణ అధ్యక్షు పదవి ఇచ్చారని ప్రశ్నించారు. 1340 సర్వే నెంబర్ లో 58, 59 జీవోల కింద రెగ్యులరైజ్ చేసుకున్న వారి నుండి సంపత్ రెడ్డి డబ్బులు ఇవ్వందే మున్సిపల్ ఆఫీస్ నుండి ఇంటి నంబరు, విద్యుత్ శాఖ నుండి మీటర్ ఇవ్వకుండా అడ్డుకున్నాడని, తన సతీమణి కౌన్సిలర్ స్టాంపు ఉంటేనే ఇవ్వాలని చెప్పినట్లు ఆరోపించారు. తన బంధువుల స్థల విషయంలో కూడా తానే స్వయంగా డబ్బులు ఇచ్చినట్లు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా పట్టణంలో చైర్మన్ పదవిని అనుభవిస్తున్న రాజనర్సు పైన అవిశ్వాసం తీసుకురావాలని డిసెంబర్ 31న జరిగిన దావతులో అనుకున్నామని, హరీశ్ రావు దృష్టికి కూడా తీసుకు వెళ్లినట్లు తెలిపారు. పాత కలెక్టరేట్ భవనానికి కోటి రూపాయలు మంజూరు అయితే సంపత్ రెడ్డి, రాజనర్సుల మూలంగానే డబ్బులు రాకుండా పోయాయని ఆరోపించారు. ఆ విషయంలో దళితుల మధ్య కూడా చిచ్చుపెట్టే ప్రయత్నం వారు చేశారని ఆరోపించారు. గత కాంగ్రెస్ పాలనలో సిసి రోడ్లు పోయాలంటే కాంట్రాక్టర్ కౌన్సిలర్ సూచనల ప్రకారం కాలనీలో సీసీ పోసే వారిని, బిఆర్ఎస్ పాలనలో కాంట్రాక్టర్లను కౌన్సిలర్లు అడిగే పరిస్థితి చేరిందన్నారు. తాను కౌన్సిలర్ కాకముందే గీతారెడ్డి చేతుల మీదుగా 20 లక్షలతో ఒక భవనానికి, పోచమ్మ గుడికి 5 లక్షలతో అభివృద్ధి పనులు చేయించినట్లు తెలిపారు. పట్టణంలోని దళితుల భూములలోనే అనేక కార్యాలయాల భవనాలు నిర్మించారని, దళితులంటే ఎందుకు కక్ష అని అన్నారు. భవిష్యత్తులో తప్పనిసరిగా మున్సిపల్ చైర్ పర్సన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టి తన భార్య బాల్ లక్ష్మి ని చైర్మన్ చేయడానికి కృషి చేస్తానని, ఇతర కౌన్సిలర్లు కూడా తనకు సహకారం అందిస్తారని అన్నారు. హరీశ్ రావుకు మెజార్టీ తగ్గడానికి రాజనర్సు, సంపత్ రెడ్డిల పనితీరే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొలను నరేష్, ప్రసాద్, రవి, యాదగిరి, మహేందర్ ,మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## రజాకార్ల పాలనను గుర్తుతెస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-హిందుత్వం అంటే కాంగ్రెస్ కు అయిష్టం**
**-బీఆర్ఎస్ మునిగిపోయే పార్టీ**
**-ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి**




**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రజాకారుల పాలన గుర్తుకు తెస్తుందని, అందుకు నిదర్శనం అవినీతి, దోపిడీలేనని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో ప్రతిపక్షాలు ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు బిజెపిపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ఇక కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే డిసెంబర్ 9న రైతులకు రెండు లక్షల రుణమాఫీ అందిస్తామని అబద్ధపు ప్రచారం చేసిందని ఆయన ఆరోపించారు. తెలంగాణలో దోచుకున్న సొమ్మును దక్షిణ తెలంగాణకు ముఖ్యంగా కొడంగల్ ప్రాంతానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాధనాన్ని ఆయన సొంత నియోజకవర్గానికి మళ్ళిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికీ రుణమాఫీ చేయలేదన్నారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన మహిళలకు మహాలక్ష్మి పథకం కింద 2,500 అందిస్తామని, రైతు భరోసా సైతం ఇప్పటికి వేలాదిమందికి డబ్బులు పడడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు హైదరాబాద్లోని బిల్డర్లను భయభ్రాంతులకు గురిచేస్తూ, కోట్ల రూపాయలను దండుకుంటున్నారని అన్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల సమయంలోనే సుమారు 50 వేల కోట్లకు పైగా నే దోచుక పోతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెంచి పోషిస్తుందని అన్నారు. ఉత్తర తెలంగాణకు ఇద్దరు మంత్రులు మాత్రమే ఉంటే దక్షిణ తెలంగాణ ముఖ్యమంత్రి కేబినెట్లో ఆరుగురు మంత్రులను తీసుకోవడం వెనక చూస్తుంటే మతలబు ఏంటని ఆయన ప్రశ్నించారు. ఎంపీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీలో వారిలో వారే కోట్లడుకొని ప్రభుత్వం కోలిపోయే ప్రమాధం ఉందన్నారు. మాజీ మంత్రి కేటిఆర్ జై శ్రీరాం అంటే ఉద్యోగాలు వస్తాయా అని మాట్లాడుతున్నారని, ఇది ఆయన అహంకారానికి నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ లోక్ సభ ఎన్నికల తర్వాత కనుమరుగవుతుందని అన్నారు. హిందుత్వం అంటే కాంగ్రెస్ పార్టీకి గిట్టదని, మైనారిటీలకు కాంగ్రెస్ ప్రభుత్వం వంత పాడుతుందని ఆయన అన్నారు. భారత రాజ్యాంగాన్ని మత ప్రాతిపదికన కాంగ్రెస్ పార్టీ విడదీసిందని ఆయన అన్నారు. సీఏఏ అనేది దేశంలో పుట్టిన వారికి వర్తించదని, దీనిపై కాంగ్రెస్ పార్టీ రాదాంతం చేయడం సరైంది కాదన్నారు. మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ వల్లే భారతదేశం విడిపోయిందని, ప్రపంచ శాంతిని ప్రధాని మోడీ కోరుకుంటున్నారు కాబట్టే ప్రపంచంలో ఉన్నత స్థానంలో నిలిచారని అన్నారు. దేశం భద్రంగా ఉండాలంటే మరోసారి ప్రధాని మోడీ గెలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పత్రిక సమావేశంలో జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి పటేల్, బిజెపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, న్యాలంరాజు, మహిళా కార్పొరేటర్ పంచ రెడ్డి ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట పట్టణంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత అచ్చంపేట :**
అచ్చంపేట పట్టణంలో 101 భూత్ లో భారతీయ జనతా పార్టీ 44వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండికారి బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతాజీ నగర్ లో బీజేపీ పార్టీ జెండాను జనసంఘ్ కాలం నుండి పనిచేసిన బీజేపీ సీనియర్ నాయకుడు పర్వతాపురం మోహన్ ఎగురవేశారు. సీనియర్ నాయకులు పర్వతాపురం మోహన్, కేతేపల్లి వెంకటేష్ గర్లపాటి శ్రీనివాసులు ను బాలాజీ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మొక్తాల రేనయ్యలు శాలువాలు కప్పి సన్మానించి గౌరవించారు. ఈసందర్భంగా గత45 ఏండ్లుగా బీజేపీ నాయకులు దేశానికి చేసిన సేవల గురించి వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ నాయకులు మండికారి బాలాజీ మాట్లాడుతూ. పార్టీ సిద్ధాంతం కోసం డా. శ్యామప్రసాద్ ముఖర్జీ ,పండిట్ దీన్ దయాల్,అటల్ బిహారీ,లాల్ కృష్ణ అద్వానీ లాంటి ఎందరో నేతలు పనిచేశారని అన్నారు. జనసంఘ్ నేత శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ నుండి నేటి వరకు ఎందరో బీజేపీ నేతలు ఉగ్రవాదులు,తీవ్రవాదుల చేతిలో మరణించారని బాలాజీ అన్నారు. బీజేపీ ఆవిర్భావం నుండి కార్యకర్తల నోళ్ళలో నానే నినాదాలు నేడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనలో కార్యరూపం దాల్చాయని అన్నారు. రామ మందిర నిర్మాణం, 370 అధికరణ తీసేయడం, త్రిబుల్ తలాక్ రద్దు లాంటి ఎన్నో నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు ఉన్నాయని బాలాజీ అన్నారు. మన యోగాకు ప్రపంచ గుర్తింపుతో పాటుగా మన భారత దేశానికి అంతర్జాతీయ స్థాయిలో ఎంతో గౌరవాన్ని పెంచిన నరేంద్రమోదీ అని బాలాజీ అన్నారు. గత కొన్నే%శీ%డ్లుగా దేశంలోని పేదలందరికీ ఉచితంగా బియ్యం అందించిన నరేంద్రమోదీ మళ్లీ అధికారంలోకి రావాలని ప్రతి భారతీయులు కోరుకుంటున్నారని బాలాజీ అన్నారు. కార్యకర్తలు ప్రాణ త్యాగం చేయడం జరిగింది అలాంటి కార్యకర్తల కల నెరవేరాలంటే మూడోసారి భారత ప్రధానిగా నరేంద్ర మోడీని చేయడమే ఇప్పుడు మన ముందున్నటువంటి కర్తవ్యమని బాలాజీ అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీ సీటును గెలిపించి నరేంద్ర మోడీ కి కానుకగా అందించి ఈ ప్రాంత అభివృద్ధిలో పలుపంచుకుందామని బాలాజీ అన్నారు. కార్యకర్తలకు నాయకులకు, అభిమానులకు బీజేపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మొక్తాల రేనయ్య,మాజీ జిల్లా కార్యదర్శి బట్టి జగదీష్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి రంగినేని రవీందర్,మన్నాన్ సాబ్,ఓబీసీ పట్టణ అధ్యక్షులు బయ్య రాజు,బీజేపీ పట్టణ నాయకులు అనంత చారి,లక్ష్మీ కాంత్,ప్రవీణ్ కుమార్,మందుల మల్లేష్ ,రామకృష్ణ ,బక్కమ్మ ,లక్ష్మమ్మ ,నిరంజన్, కొండల్ గౌడ్, రామకృష్ణ గౌడ్,షేరలి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం వంశీని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం మంథని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికర్ కిషన్

**అక్షరవిజేత మంథని :**



రానున్న పార్లిమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లిమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీ కృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం గడ్డం వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంట్ కు ప్రతినిత్యం వహించి కేంద్ర మంత్రిగా భాద్యతలు నిర్వహించి కార్మిక సంక్షేమానికి ఎన్నో సంస్కరణలు తీసుకవచ్చి కార్మికుల మన్ననలు పొందిన వెంకటస్వామి మనుమడు విద్యావంతుడు యువకుడు సౌమ్యుడు ఈ ప్రాంత ప్రజల పట్ల అవగాహనా కల్గిన వంశీ కృష్ణ రాజకీయ రంగంలోకి రావడం కాంగ్రెస్ పార్టీకి ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అయిన వ్యక్తం చేసారు రాజకీయాలకు రాకముందు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు అందించిన వంశీ కృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపేంచేందుకు మంథని నియోజకవర్గ ప్రజలు, పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని, శ్రీధర్ బాబు నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు సమరోత్సహంతో విజయ దూందుబీ మోగిస్తారని మంథని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికర్ కిషన్ జి ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## జన జాతర సభకు బయలుదేరిన మండల కాంగ్రెస్ శ్రేణులు

**-భారీ సంఖ్యలో బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు**



**అక్షరవిజేత,చారకొండ :**
కాంగ్రెస్ పార్టీ జన జాతర సభకు బయలుదేరిన చారకొండ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. శనివారం కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జన జాతర సభకు విచ్చేస్తున్న జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు,స్వాగతం సుస్వాగతం చారకొండ %శ్రీ%మండలం అచ్చంపేట నియోజవర్గం,కల్వకుర్తి నియోజకవర్గం గ్రామాల నుండి బయలుదేరుతున్న నాయకులు,కార్యకర్తలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్ ఆధ్వర్యంలో బయలుదేరుతున్న నాయకులకు అభినందన తెలియజేశారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపుమేరకు మండలంలోని గ్రామపంచాయతీలనుండి తుక్కుగూడ లోని జన జాతర సభకు ముస్తఫా ముజ్జు భాయ్ జిల్లా నాయకులు,మండల అధ్యక్షులు జమ్మికింది బలరామ్ గౌడ్,సాంబయ్య గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలో జన జాతరకు కదిలిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి సిరాజ్,జంగయ్య, లింగమయ్య, దేవేందర్, కాజా, వెంకటయ్య, ఈదమయ్యా,సైదుల్, దేరంగుల లక్ష్మయ్య మాజీ వార్డ్ మెంబర్ సీనియర్ నాయకులు,గడ్డమీశ్రీను,పల్లె వెంకటయ్య, కొత్రా సురేష్, ఎలిమినేటి గెలువయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కొత్ర లింగయ్య, లక్ష్మయ్య,తిరుపతయ్య,వెంకటయ్య, తిరుపతయ్య,ఇసుప్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు చలో తుక్కుగూడ జన జాతర సభకు బయలుదేరడం జరిగింది.

## మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్ష కార్యక్రమం

**-కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తోంది**




**అక్షర విజేత జుక్కల్ ప్రతినిధి :**
కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఆధ్వర్యంలో రైతు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వరి ధాన్యానికి అదనంగా 500 బోనస్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు నాణ్యమైన కరెంటు 24 గంటలు ఉచితంగా అందించాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిల్చిందన్నారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో విఫలమైందన్నారు. రైతులకు న్యాయం జరిగేంత వరకు భారత రాష్ట్ర సమితి రైతుల పక్షాన ఉండి పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ దఫేదర్ రాజు ఆయా మండలాల ఎంపీపీలు,జడ్పిటిసిలు భారత రాష్ట్ర సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబటిపల్లి గ్రామంలో ఇసుక క్వారీ పనులు షురూ

**- గ్రామ సభ నిర్వహించకుండానే పనులు ప్రారంభం.**
**-గ్రామ ప్రజలు రైతులలో తీవ్ర ఆందోళన**



**అక్షరవిజేత, మహాదేవపూర్ :**
భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలో మేడిగడ్డ బ్యారేజ్ దిగువన రెండు మూడు నాలుగు మూడు నెంబర్ గల ఇసుక క్వారీలను టెండర్లు అయ్యి పనులు ప్రారంభించడం జరిగింది. దీనిపై గ్రామంలో రైతుల గాని గ్రామ ప్రజలతో గానీ ఎలాంటి సమాచారం లేకుండా గ్రామసభ గాని ఎలాంటి చర్చ గాని జరపకుండా ఇసుక క్వారీ రోడ్డు పనులు ప్రారంభించారు. గోదావరి ఒడ్డు మట్టి మొత్తం తీసి గోదావరి ఇసుక తీసే ప్రాంతంలో రోడ్డుకు ఉపయోగించారు. దీంతో గోదావరి ఒడ్డున ఆనుకొని ఉన్న పంట చేను రైతులు ఆందోళన చెందుతున్నారు. వానకాలం గోదావరి విస్తృతంగా ప్రవహిస్తుంది. కావున ఒడ్డున ఉన్న తమ చేనులు కూడా కొట్టుకుపోయే ప్రమాదం ఉందని గ్రామంలోని రైతులు గాని ప్రజలకు గాని ఎలాంటి చర్చ జరపకుండా పనులు ప్రారంభించడంపై రైతులు తీవ్ర ఆందోళన గురవుతున్నారు. గతంలో మెడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో ఎన్నో ఆశలు చూపి అప్పటి ప్రభుత్వం ఏమి చేయకుండా నష్టం కలిగించారని మంచి భూములను కోల్పోయామని చివరికి ఎలాంటి అప్పటి ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు రైతులను నట్టేట ముంచారని మరి అలాంటి పరిస్థితులు మళ్లీ ఎదురయ్యే అవకాశాలు ఇసుక క్వారీ ద్వారా ఉన్నాయని అలాంటిది మెడిగడ్డ బ్యారేజీలో భూములు కోల్పోయి మోసపోయామని మళ్లీ ఇసుక క్వారీలతో తమ నష్టం కలిగించవద్దని గ్రామ ప్రజలు ప్రతికాముకంగా తెలియజేశారు.గ్రామంలో ఇసుక క్వారీల టెండర్లు జరిపినప్పుడు గ్రామ ప్రజలు అభిప్రాయ సేకరణ చేయకుండానే టెండర్లు జరిపి పనులు ప్రారంభించడం దీనివల్ల గ్రామ ప్రజలు ఉపయోగమైన ఉందా ఇక్కడి యువకులకు ఏదైనా ఉపాధి అవకాశం ఉందా గ్రామ అభివృద్ధి అయినా జరుగుతుందా అనేక సందేహాలు గ్రామ ప్రజలలో వెలువెత్తుతున్నాయి. కేవలం కాంట్రాక్టర్లు లబ్ధి పొందడం కోసమే ఇసుక క్వారీ ప్రారంభించారని పర్యావరణాన్ని గాని గ్రామం చుట్టూ ఉన్న వాటికి ఎలాంటి హాని జరగకుండా పనులు ఎలా చేస్తారు అనేది చర్చించకుండా పనులు చేస్తున్నారని. మేడిగడ్డబ్యారేజీలో భూములు కోల్పోయి తీవ్రంగా నష్టపోయామని మళ్లీ ఇసుక క్వారీలతో అలాంటి సంఘటనలు జరగకుండా దీనిపై గ్రామంలో సభ నిర్వహించి రైతులతో చర్చ జరపాలని ఆ తర్వాతే పనులు ప్రారంభించాలని కాంట్రాక్టర్లకు మరియు అధికారులకు టిఎస్ఎండిసి వారికి గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనకు దిగి ధర్నా నిర్వహిస్తామని ఎట్టి పరిస్థితులలో పనులు జరగకుండా ఆపుతామని ప్రజలు పత్రికాముఖంగా తెలిపారు.

# పెద్దంపేట గ్రామంలో ఇసుక క్వారీ పనులు ప్రారంభం

**-గ్రామ ప్రజలతో చర్చ జరపకుండానే పనులు ప్రారంభం.**
**-రహదారి నిర్మాణంలో ఫారెస్ట్ అధికారుల అనుమతులు ఉన్నాయా**



**అక్షరవిజేత, మహాదేవపూర్ :**
భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం పెద్దపేట గ్రామంలో ఇసుక క్వారీ పనులను టెండర్లు జరిపి రోడ్డు పనులు ప్రారంభించారు. దీంతో గ్రామంలోని రైతులలో ప్రజలలో గ్రామస్తులలో ఏం జరుగుతుందో అనే సందేహం ఏర్పడింది .గ్రామంలో ఇసుక క్వారీ ఏర్పాటైనప్పుడు గ్రామసభ గాని గ్రామ ప్రజలతో చర్చ గాని జరపకుండా ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ఇసుక క్వారీ పనులు ప్రారంభించారని గ్రామంలోని రైతులు ప్రజలు తీవ్ర ఆందోళనకురవుతున్నారు. ఎలాంటి సమాచారం లేకుండానే పనులు ప్రారంభించారని ఇసుక క్వారీ వల్ల గ్రామంలో ప్రజలకు పర్యావరణం గాని గ్రామం చుట్టూ ఉన్న వాటికి గాని ఎలాంటి హాని జరగకుండా పనులు ఎలా చేస్తారనేది చర్చ జరపకుండా పనులు చేస్తున్నారని దీనివల్ల గ్రామంలో అభివృద్ధి ఏమైనా జరుగుతుందా యువతికి ఉపాధి అవకాశం ఏదైనా ఉంటుందా అనే సందేహాలు గ్రామ ప్రజల్లో వెల్లి వెతుకుతున్నాయి. ఇసుక క్వారీ డంపింగ్ చేయడానికి ఉపయోగించిన రోడ్డు ఫారెస్ట్ పరిధిలో వస్తుందని గత ప్రభుత్వం ఎఫ్ఆర్ఓ తాత్కాలిక పట్టాలను పోడు చేసుకున్న రైతులకు ఇవ్వడం జరిగిందని దీనికి సంబంధించి ఫారెస్ట్ అధికారుల పర్మిషన్ ఏమైనా ఉన్నాయా అనే సందేహాలు వెలువెత్తుతున్నాయి .ఫారెస్ట్ అధికారులు గ్రామంలోని రైతులకు చిన్న పొరక నరికితేనే చర్యలు తీసుకుంటారు. అలాంటిది వారు ఇక్కడ నిర్వహించే క్వారీ పనులు ఉపయోగించే కర్రలు పోరకకి పర్మిషన్ ఉన్నాయా అని కొంతమంది ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో నిర్వహిస్తున్న ఇసుక క్వారీ పనులపై అనేక సందేహాలు గ్రామస్తులు ఉన్న ఇసుక క్వారీ పనులు నిర్వహించే వారు వారితో చర్చ జరపకుండా పనులు ప్రారంభించారు. దీనిపై చర్చ జరిపి పనులు చేయాలని లేదంటే పనులు ఆపుతామని గ్రామస్తులకు నష్టం జరగకుండా పనులు ఎలా చేస్తారో అనేది చర్చ జరిపి పనులు చేయాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగి ధర్నా నిర్వహిస్తామని ఇసుక క్వారీ కాంట్రాక్టర్లకు అధికారులకు టిఎస్ఎండిసి వారికి గ్రామ ప్రజలు పత్రికాముఖంగా తెలియజేశారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-జెండా ఆవిష్కరణ చేసిన పట్టణ అధ్యక్షురాలు కళ్యాణి**
**-రామాలయంలో టిఫిన్ బైటక్ కార్యక్రమం**
**-పార్లమెంట్ ఎన్నికల్లో 400సీట్లు గెలుస్తామని ధీమా.**



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి :**
భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బెల్లంపల్లిలో పట్టణ అధ్యక్షురాలు ధార కళ్యాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ జరిపి అనంతరం శ్రీ కోదండ రామాలయం శక్తి కేంద్రం పరిధిలో టిఫిన్ బైటక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ టిఫిన్ బైటక్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పార్టీ ఇంచార్జ్ నగునూరి సుధీర్ గౌడ్, బెల్లంపల్లి అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ లు హాజరై నాయకులకు పలు సూచనలు చేసారు. ప్రధాని నరేంద్ర మోడీ సూపరిపాలనకి ఆకర్షతులయ్యి పలువురు పార్టీలో చేరడం జరిగింది. వారికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి వెంకట క్రిష్ణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పట్టి వెంకట క్రిష్ణ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల వారి వరకు కేంద్ర ఫలాలు చెంది దేశంలో పేదరికం లేకుండా కులమతాలకు అతీతంగా దేశం అభివృద్ధి చెందాలని, ప్రపంచంలో భారత దేశాన్ని విశ్వ గురువుగా ఉంచాలని ఒక గొప్ప ఉద్దేశంతో 1952 సంవత్సరంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ భారతీయ జనతా పార్టీ మాతృ సంస్థ అయిన జనసంఘ్ ని స్థాపించడం జరిగింది. 1980లో భారతీయ జనతా పార్టీగా మారి 3 సీట్లు గెలిచి అంచేలుంచెలుగా దేశ ప్రజల మన్నలు పొందుతూ 337 సీట్లకు చేరుకొని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా ఆవిర్భవించిన బీజేపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కచ్చితంగా 400 సీట్లు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేస్తూ పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ని అధిక మెజారిటీతో గెలిపించే దిశగా తామందరం పని చేస్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎరుకల నర్సింగ్, కనకం విజయ్, ఆకుల శంకర్, కనకం శ్రీనివాస్, బాసబోయిన యుగేందర్, వోడ్నాల స్వామి, జీధుల రాములు, గణేష్, గోలి శ్రీనివాస్, సల్లం సుమలత, ఎల్లందుల ఊహ ప్రసన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

**అక్షరవిజేత, దేవరకొండ :**
దేవరకొండ మున్సిపాలిటీలో మార్కెట్ యార్డ్ శివాలయం బూతులలో ప్రతి ఇంటిపై పార్టీ జెండాను ఎగరవేయడం జరిగింది. తదనంతరం దేవరకొండ పట్టణంలో బూత్ నంబర్ 88,89,91 లో పార్టీ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా టిఫిన్ బైటక్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి టిఫిన్ బైటక్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ పాల్గొనడం జరిగింది. టిఫిన్ బైటక్ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి దిశగా ముందుకు కొనసాగే అంశాలు ప్రస్తావించడం జరిగింది. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లాలో జెండా ఎగరవేయడం ఖాయమని వారు ప్రస్తావించారు. బిజెపి పార్టీ ఆవిర్భావం కోసం అహర్నిశలు పనిచేసిన మహనీయులను గుర్తు చేసుకుంటూ వారికి నివాళులర్పించడం



జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ దేవరకొండ పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి శంకర్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ చండీశ్వర్, వజ్ర కుమార్ కాసుల శంకరయ్య, బిక్షపతి నాయక్, శేఖర్, రాము నాయక్,తదితర నాయకులు పాల్గొన్నారు

# పెద్దంపేట గ్రామంలో ఇసుక క్వారీ పనులు ప్రారంభం

**-గ్రామ ప్రజలతో చర్చ జరపకుండానే పనులు ప్రారంభం.**
**-రహదారి నిర్మాణంలో ఫారెస్ట్ అధికారుల అనుమతులు ఉన్నాయా**





**అక్షరవిజేత, మహాదేవపూర్ :**
భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం పెద్దపేట గ్రామంలో ఇసుక క్వారీ పనులను టెండర్లు జరిపి రోడ్డు పనులు ప్రారంభించారు. దీంతో గ్రామంలోని రైతులలో ప్రజలలో గ్రామస్తులలో ఏం జరుగుతుందో అనే సందేహం ఏర్పడింది .గ్రామంలో ఇసుక క్వారీ ఏర్పాటైనప్పుడు గ్రామసభ గాని గ్రామ ప్రజలతో చర్చ గాని జరపకుండా ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ఇసుక క్వారీ పనులు ప్రారంభించారని గ్రామంలోని రైతులు ప్రజలు తీవ్ర ఆందోళనకురవుతున్నారు. ఎలాంటి సమాచారం లేకుండానే పనులు ప్రారంభించారని ఇసుక క్వారీ వల్ల గ్రామంలో ప్రజలకు పర్యావరణం గాని గ్రామం చుట్టూ ఉన్న వాటికి గాని ఎలాంటి హాని జరగకుండా పనులు ఎలా చేస్తారనేది చర్చ జరపకుండా పనులు చేస్తున్నారని దీనివల్ల గ్రామంలో అభివృద్ధి ఏమైనా జరుగుతుందా యువతికి ఉపాధి అవకాశం ఏదైనా ఉంటుందా అనే సందేహాలు గ్రామ ప్రజల్లో వెల్లి వెతుకుతున్నాయి. ఇసుక క్వారీ డంపింగ్ చేయడానికి ఉపయోగించిన రోడ్డు ఫారెస్ట్ పరిధిలో వస్తుందని గత ప్రభుత్వం ఎఫ్ఆర్ఓ తాత్కాలిక పట్టాలను పోడు చేసుకున్న రైతులకు ఇవ్వడం జరిగిందని దీనికి సంబంధించి ఫారెస్ట్ అధికారుల పర్మిషన్ ఏమైనా ఉన్నాయా అనే సందేహాలు వెలువెత్తుతున్నాయి .ఫారెస్ట్ అధికారులు గ్రామంలోని రైతులకు చిన్న పొరక నరికితేనే చర్యలు తీసుకుంటారు. అలాంటిది వారు ఇక్కడ నిర్వహించే క్వారీ పనులు ఉపయోగించే కర్రలు పోరకకి పర్మిషన్ ఉన్నాయా అని కొంతమంది ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో నిర్వహిస్తున్న ఇసుక క్వారీ పనులపై అనేక సందేహాలు గ్రామస్తులు ఉన్న ఇసుక క్వారీ పనులు నిర్వహించే వారు వారితో చర్చ జరపకుండా పనులు ప్రారంభించారు. దీనిపై చర్చ జరిపి పనులు చేయాలని లేదంటే పనులు ఆపుతామని గ్రామస్తులకు నష్టం జరగకుండా పనులు ఎలా చేస్తారో అనేది చర్చ జరిపి పనులు చేయాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగి ధర్నా నిర్వహిస్తామని ఇసుక క్వారీ కాంట్రాక్టర్లకు అధికారులకు టిఎస్ఎండిసి వారికి గ్రామ ప్రజలు పత్రికాముఖంగా తెలియజేశారు.

# ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గొర్రెటంకల సురేష్**



**అక్షరవిజేత మంథని :**
కార్మికసంఘాలు,వామపక్ష పార్టీలు పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో మండలంలో గత నెలరోజులు గా ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు ఉన్నాయని,పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గొర్రెటంకల సురేష్ డిమాండ్ చేశారు. శనివారం మంథని మండలంలోని పలు గ్రామలలో ఉపాధి హామీ పనులను సందర్శన చేశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ రెక్కాడితేనే గాని డొక్కనిండని ఉపాధి కూలీలకు నెలలుగా కూలి డబ్బులు పెండింగ్ పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు . బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను రోజురోజు పెంచుతున్నారని, నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని,పెరిగిన ధరలతో వ్యవసాయ కూలీలు ఉపాధి హామీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,పిల్లలకు ఫీజులు,హాస్పటల్ చార్జీలు, కట్టుకోలేక, పూట గడవక అనేక ఇబ్బందులు పడుతున్నారని,ఈ తరుణంలో మండలం లో నెలలు గా ఉపాధి కూలీల డబ్బులు బాకాయి పెట్టడం సిగ్గుచేటని అన్నారు . పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీ డబ్బులను వెంటనే విడుదల చేయాలని, జిల్లా వ్యాప్తంగా వారం రోజుల లోపల కూలి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు.పనిచేసే చోట నీడ సౌకర్యం కల్పించాలని, కూలీలకు పని ముట్లు గడ్డపారలు,తట్టలు, ఇవ్వాలని, మెడికల్ కిట్టు అందుబాటులో ఉంచాలని శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలని డిమాండ్ చేశారు.సంబంధిత అధికారులు ఆఫీసులోనే ఉండకుండా పని జరిగే ప్రదేశంలో తిరగాలని సౌకర్యాలు పరిశీలించాలని డిమాండ్ చేశారు కూలీలకు కూలి డబ్బులు వారం రోజుల్లో చెల్లించని ఎడల కూలీలను ఏకం చేసి కార్యాలయం ముట్టడి చేపాడతమని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గొర్రెటంకల సురేష్ హెచ్చరించారు.

# అంతరించిపోతున్న చెరువు

**- భవిష్యత్తులో పొంచి ఉన్న ప్రమాదం**



**అక్షరవిజేత,నరసింహులపేట :**
పెద్ద నాగారం అజ్మీర తండా గ్రామపంచాయతీ పరిధిలోని స్థానిక అధికారుల నిర్లక్ష్యంతో గత కొంతంగా బంజారి చెరువులో మట్టితోవ్వకాలు జరుగుతున్నాయి.ఈ చెరువు కి సమీపాన సుమారు ఐదు గ్రామపంచాయతీలు కలుపుకొని బీటీ రోడ్డు ఉంది నిత్యం దీనిపై వందల మంది వ్యవసాయదారులు ప్రయాణిస్తూ ఉంటారు గత వర్షాకాలంలో నీటి ప్రవాహానికి సమీపాన కల్వర్టు కొట్టుకుపోవడం జరిగింది. గత ప్రభుత్వం సహాయంతో మళ్లీ దాన్ని నిర్మించడం జరిగింది. మళ్లీ దానికి సమీపాన సుమారు 15 మీటర్ల లోతున మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి.సంబంధిత అధికారులు స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కనుల పండుగా పల్లకి సేవ



**అక్షర విజేత దేవరకద్ర**
దేవరకద్ర పట్టణ కేంద్రంలోని శ్రీ వాసవి మాత ఆలయంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పల్లకి సేవ కార్యక్రమాన్ని కనుల పండుగ నిర్వహించారు. ఆలయంలో భక్తులు అమ్మవారికి అభిషేకాలు అలంకరణ కుంకుమార్చన వంటి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని స్మరిస్తూ భజనలు చేస్తూ పల్లకు సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# రంజాన్ పర్వదిన కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్



**అక్షరవిజేత, దేవరకొండ :**
దేవరకొండ పట్టణంలోని డిండి చౌరస్తా వద్ద ఈద్గా మక్కా మసీదు కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రంజాన్ పర్వదిన కార్యక్రమంలో పాల్గొని,ముస్లిం సోదరీ సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసి, నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఈ సందర్భంగా నియోజకవర్గంలోని మైనార్టీ మసీదు, ఈద్గా పలు అభివృద్ధి పనుల నిర్మాణం కోసం రెండు కోట్ల రూపాయలు మంజూరు అయ్యింది అన్నారు.ఇంకా మీకు కావలసిన నిధులు మంజూరు చేస్తా అని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు

# భారీ సంఖ్యలో బయలుదేరిన వెలటూర్ గ్రామ కాంగ్రెస్ శ్రేణులు



**అక్షరవిజేత,అచ్చంపేట :**
కాంగ్రెస్ పార్టీ జన జాతర సభకు బయలుదేరిన ఉప్పునుంతల మండలం వెలటూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.శనివారం కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జన జాతర సభకు విచ్చేస్తున్న జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు,స్వాగతం సుస్వాగతం పలుకుతూ అచ్చంపేట నియోజవర్గం,వెలటూర్ నుండి బయలుదేరుతున్న నాయకులు,మండలం ఉపాధ్యక్షులు గుండామోని శ్రీశైలం తాలూకా నాయకులు గుద్దటి బాలరాజు,సంగి గౌరీ, యాట జనార్దన్,యాట స్వామి,తైలి రవేష్,ఇమ్మడి రాజు,ఆటో కృష్ణ,ఉసెన్,తైలి ఆంజనేయులు,జన జాతర సభకు బయలుదేరడం జరిగింది.

# దేవరకద్ర మున్సిపాలిటీ అధ్యక్షుడిగా ఆది హన్మంతు రెడ్డి

**- ఎమ్మెల్యేకు రుణపడి ఉంటా**



**అక్షర విజేత దేవరకద్ర :** దేవరకద్ర మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా దేవరకద్ర పట్టణానికి చెందిన ఆది హన్మంతు రెడ్డి ని ఏకగ్రీవంగా నియమించినట్లు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు. పార్టీ అధ్యక్షుడిగా నియమించడంతో ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, ప్రతి కార్యకర్త కు అండగా ఉంటూ తన వంతు సేవలను అందిస్తానన్నారు. కార్యకర్తలు సమనంతో పని చేసేలా చూస్తానన్నారు. పార్టీ తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను విధిగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో దేవరకద్ర మునిసిపాలిటీ అధ్యక్షుడిగా నియమించడంతో ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డికి రుణపడి ఉంటానని అన్నారు. ఎమ్మెల్యే తనకు ఇచ్చిన బాధ్యతను విధిగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.

# తుక్కుగూడ సభకు హాజరైన కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**అక్షర విజేత, కొమురవెల్లి:** తుక్కుగుడా బహిరంగ సభకు కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం శనివారం నాడు మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నూతనంగా నియమకమైన కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్, మల్లన్న ఆలయ చెర్మెన్ పర్పాటకం లక్ష్మారెడ్డి, కొమురవెల్లి ఎంపిటిసిలు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, ఎంపిటిసి 2 లింగంపల్లి కవిత, కనకరాజ్, శ్రీనివాస్, కొమ్ము రవి, దాసరి శ్రీకాంత్, సానాది భాస్కర్, రమణ రెడ్డి, శ్రీనాత్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 6 లక్షల రూపాయలు పట్టుబడి

**-గుడికొండ రిజర్వాయర్ చెక్ పోస్ట్**



**అక్షరవిజేత, చింతపల్లి :** చింతపల్లి గ్రామంలో మధ్యాహ్నం సుమారు 12:30 గంటల సమయంలో ఎస్సై చింతపల్లి ,బి యాదయ్య వారి సిబ్బందితో కలిసి చింతపల్లి సాయిబాబా గుడి సమీపంలో వాహనాలు తనిఖీ చేయుచుండగా మల్గం వెంకటయ్య తండ్రి రాములు, 52 సంవత్సరాలు, కులం గౌడ్ ,వృత్తి వ్యవసాయం , గ్రామం.నసర్లపల్లి, చింతపల్లి మండలం అను వ్యక్తి లోకసభ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సందర్భంలో ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా లక్ష రూపాయలు తరలిస్తుండగా అతని వద్ద అతని వద్ద పంచనామ నిర్వహించి స్వాధీనం చేసుకొని నల్గొండ డిటిఓ కు అప్పగించడమైనది. అదేవిధంగా సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో గుడికొండ్ల సమీపంలోని రిజర్వాయర్ సమీపంలో ఎస్ఐ వారితోపాటు ఎస్ ఎస్ టి టీం ఆధ్వర్యంలో స్థానిక పోలీసుల సహాయంతో ఐదు లక్షల రూపాయలను పట్టుబడే చేసి పంచమా నిర్వహించి డిటిఓ కు అప్పగించారు.అతని వివరాలు నారబోయిన శ్రీకాంత్ తండ్రి అంజయ్య,వయస్సు.29,కులం. యాదవ్, వృత్తి.వ్యాపారం, గ్రామం మడమడక దేవరకొండ మండలం నల్గొండ జిల్లా గ్రామస్తులు.

# తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




**అక్షరవిజేత, కొండమల్లేపల్లి :** త్వరలో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా శనివారం హైదరాబాదు తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ జన జాతర పేరుతో నిర్వహించిన భారీ బహిరంగ సభకు మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. అంతకుముందు వారు కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్ రెడ్డికి అనుకూలంగా నినాదాలు చేశారు. తరలి వెళ్లిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రామావత్ మోహన్ నాయక్, జగన్ నాయక్, భీమ్ సింగ్, సూక్య, కృష్ణ, రమేష్, రాజు, భీముడు, సాయిలు తదితరులున్నారు

# ప్రమాదాలకు నిలయంగా శంకర్ పల్లి పర్వేద రోడ్డు

- రోజుకో ప్రమాద చావు లేకపోతే అవిటి గా మారుతున్న జనాలు
- రోడ్డున పడుతున్న కుటుంబాలు
- ప్రజల ప్రాణాలు అంటే పట్టింపు లేని అధికారులు



**అక్షరవిజేత, శంకర్ పల్లి :** శంకర్ పల్లి నుంచి పర్వేద, మాసాని గూడ వెళ్లే రోడ్డు చాలా ప్రమాదకరంగా మారింది. రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. ఏ సమయంలో ఏ వాహనం వచ్చి గుద్దేసి వెళ్తుందో అని భయపడుతూ ప్రయాణం చేస్తున్నారు. తప్పు ఎవరిది అయినా ప్రమాదం తప్పనిసరి అయింది. సరైన సూచిక బోర్డ్ లు లేనందున మూలమలుపుల వద్ద ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వల్ల చాలా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అధికారుల అసమర్థత వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఎన్నో అమాయక ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి... గత వారం రోజుల నుంచి మూడు ప్రమాదాలు జరిగాయి. అంటే అర్థం చేసుకోవచ్చు ఈ రోడ్డు ఎంత ప్రమాదమో అని. ఆర్ అండ్ బీ అధికారులు ఇప్పటికీ అయిన స్పందించి ప్రజల ప్రాణాలు కాపాడాలి అని చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

# సాయి పబ్లిక్ స్కూల్లో ఘనంగా 30 వ వార్షికోత్సవ వేడుకలు




**అక్షర విజేత కొండపాక :** కొండపాక మండల కేంద్రంలోని సాయి పబ్లిక్ స్కూల్ 30వ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ముందుగా పాఠశాల కరెస్పాండెంట్ దామోదర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకుసాగితే మంచి ఫలితాలు సాధిస్తారన్నారు. విద్యార్థులు పట్టుదలతో ఏకాగ్రతతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంపొందించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు విద్యార్థుల నృత్యాలను ప్రదర్శనలను తిలకిస్తే ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ,తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠశాల కరెస్పాండెంట్ బహుమతులు ప్రధానం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డినే గెలిపించాలి



**అక్షర విజేత, మరికల్/ధన్వాడ :** నారాయణపేట జిల్లా మరికల్ మండలం తీలేరు గ్రామంలో సిపిఐ గ్రామస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో పేట జిల్లా సిపిఐ కార్య వర్గ సభ్యులు పి.వెంకటేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా అన్ని మండల కేంద్రాలలో గ్రామ గ్రామాన తిరిగి మిత్రపక్షం బలపరిచిన అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి గారికి ఓట్లు వేయమని ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన అన్నారు . గతంలో అధికారంలో ఉన్నటువంటి బి ఆర్ఎస్ పార్టీ ఒర్గీ పెట్టింది ఏమీ లేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు .కావున చేతు గుర్తుకి ఓట్లు వేసి మన యొక్క జీవితాలను బాగుపరుచుకునేందుకు ప్రతి ఒక్క మహిళ చైతన్యవంతులై నారాయణపేట నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పాలమూరు పార్లమెంటు అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి గారిని అత్యధిక ఓట్ల మెజార్టీతో ఆయనను గెలిపించాలని సిపిఐ పార్టీ కోరుతుంది గతంలో స్థానిక ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి గారిని సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థి పర్ణిక రెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించిన చరిత్ర సిపిఐ పార్టీకి ఉందని ఆయన గుర్తు చేశారు కావున ఇట్టి కార్యక్రమంలో మండల కార్యదర్శి పి.రాము, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సేవాలాల్ జగదాంబ ఆలయ గుడి నిర్మాణానికై 30 వేలు విరాళం అందజేసిన ధర్మకర్త!!

**-శంకర్ తండా ప్రధానోపాధ్యాయుడు హరిప్రసాద్ !!**



**అక్షర విజేత, శివంపేట :** శివంపేట్ మండల కేంద్రంలోనిభీమ్లా తండా గ్రామపంచాయతీ లోని శంకర్ తండాలో నూతన శ్రీ సేవాలాల్ జగదాంబ గుడి నిర్మాణానికి 30,000/–లు విరాళం చేశారు. శ్రీ సేవాలాల్ జగదంబ ఆలయ కమిటీ శంకర్ తండా అధ్యక్షులు బాలు నాయక్ , మరియు సభ్యులు జైల్ సింగ్, దశరథ్,రవి,దేవి సింగ్ వసంతరావు అడిగిన వెంటనే విరాళం చేసిన శంకర్ తండా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు డి .హరిప్రసాద్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. భవిష్యత్తులో కూడా ఆర్థిక తోడ్పాటు అందిస్తానని చెప్పడం జరిగింది. దేవాలయాలు భవిష్యత్ తరాలకు మనం అందించే ఆధ్యాత్మిక సంపద అని తెలియజేశారు.నూతన ఆలయం నిర్మాణం కోసం విరాళం ఇచ్చినందుకు గానూ తనకు ఆలయ అర్చకులు శ్రీ సంత్ సేవాలాల్ అనుగ్రహం ఎల్లప్పుడూ ఉంటుందని ఆశీర్వదించారు . శ్రీ సేవాలాల్ జగదంబ ఆలయ కమిటీ నిరంతరం కృషిచేస్తూ ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నది. వారు ఆలయ కమిటీ అభివృద్ధిలో, నిర్మాణం లో భాగమైనందు పలువురు బంజారా నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# తుక్కుగూడ లో జన జాతర తరలిన కార్యకర్తలు



**అక్షర విజేత కొండపాక :** కొండపాక మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లింగరావు ఆధ్వర్యంలో తుక్కుగూడ జన జాతరకు బయలుదేరిన మండలం లోని వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని తుక్కుగూడ జన జాతరను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో వద్లకొండ రవీందర్ అనంతుల నరేందర్ మంచాల శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు

# శంకర్ పల్లి మండల బిజెపి ప్రధాన కార్యదర్శిగా నర్సింలు



**అక్షరవిజేత, శంకర్ పల్లి :** శంకర్ పల్లి మండల భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎల్లకొండ నర్సింలు ను శంకరపల్లి మండల పార్టీ అధ్యక్షుడు బసగాళ్ల రాములు గౌడ్ నియమించారు. నియామక పత్రాన్ని చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం మాట్లాడుతూ.. గ్రామ గ్రామాన భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఎల్లకొండ నర్సింలు మాట్లాడుతూ.. కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన ఇంటింటికి విస్తృతంగా ప్రచారం నిర్వహించి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని గెలిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ కొలను ప్రతాపరెడ్డి, శంకర్ పల్లి మాజీ ఎంపీపీ బీర్ల నరసింహ, నేషనల్ కౌన్సిల్ మాజీ మెంబర్ ఎల్ ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బసగాళ్ల రాములు గౌడ్, శంకర్ పల్లి బిజెపి మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్నా, చేవెళ్ల అసెంబ్లీ కో కన్వీనర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ ప్రధాని కావడం కేంద్రం లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం తథ్యం



**అక్షర విజేత మరిపెడ :** పార్లమెంటు ఎన్నికల్లో మానుకోటలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు తథ్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి అన్నారు.శనివారం మండలంలోని పురుషోత్తమాయ గూడెం గ్రామం నుండి భారీగా వాహన ర్యాలీతో తుక్కుగూడ జనజాతర ఎన్నికల శంఖారావ మహాసభకు ఆయన తరలివెళ్లారు.ఈ సందర్భంగా మరిపెడలో నూకల నరేష్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఆవశ్యకమన్నారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన కొనసాగిస్తున్నారని ఆరు గ్యారంటీలను వంద రోజుల్లోనే అమలుచేసి చరిత్రలో నిలిచాడని కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ,పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ తుక్కుగూడ జనజాతర సభకు హాజరై కాంగ్రెస్ పార్టీ జనరంజక మ్యానిఫెస్టోని వెల్లడిస్తారని పేర్కొన్నారు.రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గందసిరి అంబరీష, పానుగోతు రాంలాల్, కాలం రవీందర్ రెడ్డి,మెంచు అశోక్ గౌడ్,కోట వెంకట్ రెడ్డి , అలువాల ఉపేందర్,అంబటి వీరభద్రం, వాంకుడోతు వీరన్న,గుండగాని సుందరయ్య,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** రాబోవు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తాండూర్ మండలం మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండడానికి తాండూర్ సీఐ కుమారస్వామి, మాదారం ఎస్ఐ పోలీస్ స్టేషన్ సిబ్బంది సిఆర్పిఎఫ్ బలగాల సహాయంతో మాదారం నుండి నర్సాపూర్, బెజ్జాల గ్రామాల వరకు గల 36 కల్వర్టులు, ఒక బ్రిడ్జిని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. అనంతరం బెజ్జాల గ్రామంలో కార్డాన్ అండ్ సెర్చ్ నిర్వహించి వాహనాల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించడం జరిగింది. గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల గురించి వివరించారు. ప్రతిఒక్కరు వారి ఓటు హక్కును స్వేచ్ఛగా సద్వినియోగపరచుకోవాలని తెలిపారు.

# ఉపాధి పని ప్రదేశం లో అన్ని సదుపాయాలను కల్పించాలి

**-డీఆర్డీఓ సంపత్ రావు**



**అక్షర విజేత, రాయికల్:** ఎండాకాలం దృష్ట్యా ఉపాధి పని ప్రదేశం లో సదుపాయాలను కల్పించాలని జగిత్యాల డిఆర్ డి ఓ (మండల ప్రత్యేక అధికారి) సంపత్ రావు అన్నారు . ఉపాధి హామీ పథకం లో భాగంగా శనివారం రాయికల్ మండలం కిష్టంపెట్ గ్రామములో జరుగుతున్న నిరవధిక కందకం ల పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల వేతనాలు ఏప్రిల్ నెల నుండి 300 రూపాయలకు ప్రభుత్వం పెంచడం జరిగిందని, కూలీల సంఖ్యను పెంచేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ మూడు నెలల్లో కూలీలు 100 రోజులు పని పూర్తి చేసినట్లయితే 30 వేల వేతనం పొందవచ్చునని అన్నారు. ఎండలు తీవ్రత దృష్ట్యా కూలీలకు పని ప్రదేశంలో అన్ని సదుపాయాలు కల్పించాలని, ఓ ఆర్ ఎస్ పాకెట్లు పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏపీవో దివ్య, టెక్నికల్ అసిస్టెంట్ విజయ్ కుమార్, రాము, వేణు, అమర్, కార్యదర్శి వేణుగోపాల్, మేట్ కందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్వింటాల్ వరికి రూ.500 బోనస్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

**-సర్కారుపై పిడికిలి బిగించి కొట్లాడుదాం**
**-బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
వరికి క్వింటాల్ కు అదనంగా రూ.500 బోనస్ ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు దీక్ష చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ ఎన్నికల సమయంలో రైతులకిచ్చిన హామీల అమలును కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రూ. రెండు లక్షల రుణమాఫీ, క్వింటాలుకు రూ. 500 బోనస్, ఎకరానికి రూ.15వేల రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి 117 రోజులు దాటినా వాటి ఊసెత్తడంలేదని పేర్కొన్నారు. అబద్ధపు హామీలిచ్చి కాంగ్రెస్ రైతులను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, నిర్వహణలోపం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండి తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతుల కష్టాలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు అధికారులను నియమించి అంచనా విలువ వేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వరికి క్వింటాలుకు అదనంగా 500 రూపాయల బోనస్ ఇవ్వాలన్నారు. వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్రావు, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, జడ్పీటీసీ యువ నాయకులు బాజిరెడ్డి జగన్, బీఆర్ఎస్ నగరాధ్యక్షుడు సిర్పరాజు, వివిధ మండలాల నుండి జెడ్పీటీసీ , ఎంపిపి, ఎంపీటీసీలు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, ముఖ్యంగా రైతు సోదరులు, బీఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ మండల ప్రజా పరిషత్ ముందు టిఆర్ఎస్ రైతు నిరసన దీక్ష

**-పాల్గొన్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి**



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :**
బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కేసీఆర్ పిలుపుమేరకు నర్సాపూర్లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అధ్యక్షతన రైతు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో గత పది సంవత్సరాల నుండి రైతులు సుభిక్షంగా ఉన్నారని, రైతుల పంట ఎండిన దాఖలు లేవని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడు నెలలు గడిచేలోపే వందల ఎకరాలలో రైతుల పంటలు ఎండిపోయాయని, గ్రామాలలో నాణ్యమైన కరెంటు ఇవ్వక మోటార్లు కాలిపోతున్నాయని అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ రైతు రుణమాఫీ చేయకుండా, పంట నష్టం సహాయం చేయకుండా రైతులను మోసం చేస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. గత ప్రభుత్వం మిషన్ భగీరథ పేరుతో రైతులకు ప్రతి ఎకరాకు నీళ్లు అందించిన ఘనత కేసీఆర్ దేనని ఆమె కొని ఆడారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులను మరిచి రైతు ఉసురు తీయొద్దని ఆమె హితవు పలికారు. రాష్ట్రంలో వెంటనే రైతు రుణమాఫీ చేసి, పంట నష్టపరిహారాన్ని అందించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంక్షేమ శాఖ మాజీ చైర్మన్ దేవేందర్ రెడ్డి, మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మాజీ చంద్ర గౌడ్, బి ఆర్ కె ఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శివశంకరరావు, నర్సాపూర్ పార్టీ మండల అధ్యక్షుడు భోగశేఖర్, జడ్పిటిసి బాబ్యానాయక్, హత్నూర ఎంపీపీ నరసింహులు, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయీముద్దీన్, పార్టీ నాయకులు ,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హత్నూర మండలంలో ఘనంగా బిజెపి 44 వ.ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**
హత్నూర మండలంలో భారతీయ జనతా పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని హత్నూర మండలం చీక్ మద్దూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించిన భారతీయ జనతా పార్టీ హత్నూర మండల అధ్యక్షులు నాగ ప్రభు గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ అంతోదయ ఆలంబన స్ఫూర్తితో పండిత్ దీన్ దయాల్ జీ ఏకాత్మ మానవతవాదం అటల్ బీహార్ వాజ్పాయ్ జి అద్వానీ జీల ద్వయంతో విస్తృతమైన పార్టీ విస్తరణ జరిగిందని తెలిపారు దేశంలోనే తిరుగులేని వ్యక్తిగా భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిందని అన్నారు ఎదురులేని అమిత్ షాజీ చాణక్యంతో బెదురు లేని నడ్డాజీ సారథ్యంలో భారతదేశంలో 2024 సార్వత్రిక ఎన్నికలలో కమల వికాసం ఖాయమని అన్నారు గల్లి నుంచి ఢిల్లీ దాకా



సామాన్యుడిదే సింహాసనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో. శక్తి కేంద్రం ఇంచార్జ్ గౌడిచర్ల శ్రీశైలం. బూత్ అధ్యక్షులు గౌరయ్య. ఉపాధ్యక్షులు బేగరి నర్సింలు. ప్రధాన కార్యదర్శి కృష్ణ. భారతీయ జనతా పార్టీ నాయకులు శక్తి కేంద్రం ఇంచార్జ్ రవి సోషల్ మీడియా అధ్యక్షులు సుధాకర్ బీజేపీ నాయకులు మోదుగుల శ్రీశైలం మానయ్య గిరీష్ కుమార్ మహేశ్వర్ రెడ్డి రాములు కిరణ్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# నూతన భారతీయ చట్టాల పై పోలీసులకు అవగాహన



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
కామారెడ్డి ఉమ్మడి జిల్లాల డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ పి. లక్ష్మీనర్సయ్య ఆదేశాల మేరకు శనివారం తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ జి. వైజయంతి ర్యంలో నిజామాబాద్ జిల్లా న్యాయస్థానముల సముదాయంలో కొత్త న్యాయ చట్టాలు అనే అంశాలపై పోలిఎస్ లకు అవగాహన కార్యక్రమాన్నినిర్వహించారు. అందులో భారతీయ న్యాయ సనిత్ - 2023, భారతీయ నాగరిక్ సురక్షా సన్హిత్ - 2023, భారతీయ సాక్ష అధినియం - 2023 లపై నిజామాబాద్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బూసారపు రాజేష్ గౌడ్, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ పి. లక్ష్మీనర్సయ్య లు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మీనర్సయ్య, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. రవిరాజ్, బంటు వసంత్, రాజారెడ్డి నిజామాబాద్ డివిజన్ లోని పోలీసు అధికారులు, పోలీస్ ఇన్స్పెక్టర్లు కోర్టు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రైతు వ్యతిరేక ప్రభుత్వం

**- ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి**
**- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి**
**- రైతులకు 24 గంటల కరెంటు ఖచ్చితంగా ఇవ్వాలి**
**-వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :**
కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని బిఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్" వికారాబాద్ లోని ఆర్డీవో కార్యాలయం వద్ద రైతు దీక్ష నిర్వహించారు.రైతు దీక్ష లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా రైతు వ్యతిరేక విధానాలు అవాలంభిస్తోందని ఆరోపించారు. సాగు నీరు ఇవ్వకుండా, రైతు బంధు, రుణ మాఫీ వంటి పథకాలను నిర్వీర్యం చేస్తుందన్నారు. వరి పంటకు బోనస్ ఇవ్వకుండా, ఎండిపోయిన పంటలకు నష్ట పరిహారం ప్రకటించకుండా రైతులను మోసం చేస్తోందన్నారు. గత ప్రభుత్వాన్ని బదులం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ చూస్తుందని, రైతుల పంటలు ఎండిన రైతులు ఆత్మహత్యలు చేసుకున్న పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని 24 గంటల కరెంట్ ఇస్తామని సగం కరెంట్ కూడా రైతులకు ఇవ్వడం లేదని మండి పడ్డారు. రైతులకు పెట్టుబడి సాయం రూ. 15 వేలు ఇస్తామని ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. మండుటెండల్లో రైతులకు నీళు తాపే సోయి కాంగ్రెస్ వారికి లేదని మిషన్ భగీరథ నీటిని గత ప్రభుత్వం అందించిందని దాన్ని కొనసాగించలేని స్థితిలో కాంగ్రెస్ దద్దమ్మలు ఉన్నారన్నారు. ఎంపీ ఎన్నికలకు ముందు అన్ని హామీలు అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు కోడ్ ను సాకుగా చూపిస్తున్నారని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు తప్పని సరిగా బుద్ధి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ పై బురద జల్లడం మాని ఎన్నికల హామీలను నెరవేర్చే విధంగా పని చేయాలని సూచించారు. ఈ దీక్షలు ఆరంభం మాత్రమేనని మా పార్టీ ఉద్యమ పార్టీ అని, మళ్లీ ఉద్యమ బాట పడుతామని వేటాడి వెంటాడుతమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాగేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు మేక చంద్రశేఖర్ రెడ్డి, గోపాల్, వేణుగోపాల్ రెడ్డి, రాములు, రామ్ రెడ్డి, జయ కుమార్, సత్యనారాయణ, పెద్ది అంజయ్య, అశోక్, నియోజకవర్గ స్థాయి %దీ=వా% పార్టీ ముఖ్య నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి

**-సాగు నీటికి రైతులను తాగు నీటికి ప్రజలకు,మూగా జీవాలను తక్షణమే పరిష్కారం చూపాలి**



**అక్షర విజేత, మధిర :**
రైతు బంధు వేయాలి,రుణ మాఫీ వెంటనే చేయాలి. రైతుల విషయంలో అలసత్వం వహిస్తే ఉద్యమాలు తప్పవు నీకు తగిన గుణపాఠం చెబుతాం, మధిర రైతు నిరసన దీక్షలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు. శనివారం ఉదయం మధిర పాత రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా రాష్ట్రవ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి పిలుపుమేరకు రైతు గోస నిరసన దీక్ష కార్యక్రమాలను చేపట్టడం జరిగింది దానిలో భాగంగా ఈరోజు మధిరలో జిల్లా పరిషత్ చైర్మన్, మరి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు గారి అధ్యక్షతన నియోజకవర్గస్థాయి నిరసన దీక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు,రైతులు పెద్ద ఎత్తున హాజరై ఎండిపోయిన పంటలను తీసుకొచ్చి నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం హయాంలో రైతులు ఆనందంగా సుభిక్షంగా ఉన్నారని రైతుబంధు రైతు బీమా రుణమాఫీ లాంటి మరెన్నో కార్యక్రమాలను సకాలంలో రైతులకు అందజేయడం జరిగిందని కానీ సాధ్యం కాని 420 అబద్ధపు హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చిన మూడు నెలలకే రైతులకు సాగునీరు, విరామం లేని కరెంటు, ప్రజలకు, మూగజీవాలకు తాగు నీరు అందించలేని పరిస్థితి వచ్చిందని ఇలాంటి చేతగాని దద్దమ్మ ప్రభుత్వం ఓటు వేసినందుకు ప్రజలు కుమిలిపోతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి అరిగి శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మాజీ వైస్ చైర్మన్ కటికల సత్యనారాయణ రెడ్డి,బోనకల్ మండల పార్టీ అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున రావు, రైతుబంధు సమితి మాజీ మండల కన్వీనర్ చావా వేణుబాబు,రంగిశెట్టి కోటేశ్వరరావు, కొఠారి రాఘవ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అప్పారావు, కౌన్సిలరీ ఇక్బాల్, ప్యారి, బి.వి.ఆర్, యూత్ లీడర్ అబ్బూరి రామన్,తివోతి, వెంకటయ్య, ఎంపీటీసీ నాగేశ్వరావు, కోటిరెడ్డి, సర్పంచ్లు బొగ్గుల వీరారెడ్డి, పెద్ద బుచ్చయ్య, బుర్రి బాబు,రామి రెడ్డి, ప్రసాద్, తోక వెంకయ్య,వీర బాబు,ఎర్రయ్య,తోగరు ఓంకార్,కొత్తపల్లి నరసింహా రావు, బత్తుల శ్రీను, వేములపల్లి శ్రీను, జేవీ రెడ్డి, కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, మూడు జాంబు,నాగులవంచ రామారావు, గుగులోత్ కృష్ణ,వేల్పుల శివ,జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీలో చేరికలు




**అక్షర విజేత, రాయికల్:**
కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై రాయికల్ మండలం ధర్మాజీపేట గ్రామశాఖ బిఆర్ఎస్ అధ్యక్షులు గుగులోతు చిరంజీవి భారతీయ జనతా పార్టీ రాయికల్ మండల శాఖ అధ్యక్షులుఅన్నవేని వేణు ఆధ్వర్యంలో పార్టీలో చేరగా, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ డా: బోగశ్రావణి చిరంజీవిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల్ నియోజకవర్గ ఎస్టీ మోర్చా ఇన్చార్జి తిరుపతి నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దెల గంగారాజం, పరశురాం, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు సుమన్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించి ఎంపీ ఓ రాము



**అక్షర విజేత కామారెడ్డి బ్యూరో :**
నస్రుల్లాబాద్ మండల పరిధిలో నెమి గ్రామ లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులను కల్పించాలని. ఎంపీ ఓ రాము పేర్కొన్నారు. శనివారము నెమి గ్రామాన్ని స్పందించి గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేసి గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల సంఖ్య పెంచాలని కూలీల నమోదు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రాము టి ఏ ఎఫ్ ఏ ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**
భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ%శీ% పురస్కరించుకొని పెద్ద శంకరంపేట మండలంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు పార్టీ జెండాను ఎగురవేసిన మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ మరోసారి కేంద్రంలో అధికారంలో రావాలని బిజెపి కేంద్రంలో ఉంటేనే పథకాలు అన్ని విధాల కేంద్ర పథకాలు వర్తిస్తాయని ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కోనం విట్టల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిర్జపూర్ సహకార సంఘం అధ్యక్షుడు రాజీనామా




**అక్షర విజేత కామారెడ్డి బ్యూరో :**
కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలం మీర్జాపూర్ సహకార సంఘం చైర్మన్ మారుతి పటేల్ తన పదవికి శనివారం రాజీనామా చేశారు ఇటీవల సొసైటీకి చెందిన 12 మంది డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీలో చేరి చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం నోటీస్ ఇచ్చారు అవిశ్వాసానికి ముందే మారుతి పటేల్ తన పదవికి రాజీనామా చేశారు వైస్ చైర్మన్ చైతన్య కృష్ణకు ఇంచార్జ్ చైర్మన్ గా పదవి బాధ్యతలు అప్పగించినట్లు సీఈవో జాకీర్ తెలిపారు

# ఊరికి వెళ్లే ముందు పోలీసులకు సమాచారం ఇవ్వండి

**అక్షర విజేత సిద్దిపేట :**



దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ లో తెలపాలి. ఊళ్లకు వెళ్ళేవారు ఇంటిని గమనించమని ఇరుగు/పొరుగు నమ్మకస్తులైన వారికి చెప్పి వెళ్లాలి. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేను సైతం/ కమ్యూనిటీ, అనే కార్యక్రమం ద్వారా ప్రజలు ప్రజాప్రతినిధుల, సి.ఎస్.ఆర్ దాతల సహకారంతో జిల్లాలో ఇప్పటి వరకు 6,500 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. సీసీ కెమెరాల ద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను చేదించడం జరిగింది. ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి. కిటికీల వద్ద ఇంటి తాళాలు పెట్టి నిద్రించకూడదు. ఇంటి కిటికీలను మూసివేయాలి. వాటికి ఉన్న బోల్టులు సక్రమంగా ఉన్నాయెా లేదో ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలి.బంగారు ఆభరణాలు ధరించి ఆరుబయట నిద్రించకూడదు. ఇంట్లో పడుకున్నా కిటికీలు తెరిచి ఉండే వైపు పడుకోరాదు.

దుస్తుల్లో డబ్బులు పెట్టి కిటికీలకు, తలుపులకు తగిలించరాదు.వేసవిలో కిటికీకు తెరిచి నిద్రిస్తుంటారు. దొంగలు కిటికీల్లోంచి నీళ్లు చల్లి బయటకు రాగానే దోచేస్తారు. డాబాలు, ఆరుబయట చల్లగాలికి పడుకున్న వారి ఇళ్లలో దొంగతనాలు జరిగే అవకావాశాలు ఎక్కువగా ఉంటాయి. రాత్రి సమయాల్లో ఆరుబయట పడుకోవడం దొంగలకు తాళం ఇచ్చినట్టే అవుతుంది. వీలునంత వరకూ ఇంట్లోనే పడుకోవడం ఉత్తమం. ఇంటి ఆవరణలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం, పెంపుడు కుక్కలను సాకడం ఉత్తమం.మేడపై నిద్రించే వారు ఒంటిపై నగలు వేసుకుంటే దొంగలు నగలు లాక్కెళ్లే ప్రమాదం ఉన్నందున నగలు ధరించరాదు.

పగటి వేళల్లో ఎక్కువగా ఇంటికి వచ్చి బంగారాన్ని మెరుగుపెడతామని చెప్పేవారిని నమ్మవద్దు. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి.మహిళలు బయటకు వెళ్లే సమయంలో మెడచుట్టూ కొంగు కప్పుకొని వెళ్లాలి. సాధ్యమైనంతా వరకు బంగారాన్ని ప్రదర్శించవద్దు.గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.

ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్ పాల వారిని రావద్దని చెప్పాలి.పని మనుషులను ఉంటే రోజూ వాకిలి ఊడ్చుమని చెప్పాలి.విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.తాళం చెవి ఇంటి పరిసర ప్రాంతాలలో పెట్టకూడదు. అనుమానాస్పద వ్యక్తులను ఇంట్లోకి రానివ్వకూడదు. అపార్ట్మెంట్లలో కాలనీలలో నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి.వేసవిలోని అమావాస్య రోజుల్లో దొంగతనాలకు ఎక్కువగా ఆస్కారం ఉంటుంది. దొంగలు ముందుగా పగటి వేళల్లో కాలినడకన, నెంబర్ లేని వాహనాలపై సంచరిస్తూ రెక్కీ నిర్వహించి.. అవకాశం ఉన్న ఇంట్లో దొంగతనాలు చేస్తారు. ఇంకా తెరిచి ఉన్న కిటికీల ద్వారా పొడవాటి కర్ర సహాయంతో ఇంట్లో ఉన్న వస్తువులను, కొక్కానికి వేసిన బట్టలు, బ్యాగులు బయటకు తీసి అందులో ఉన్న నగలు, నగదును దోచేస్తారు.సాధారణ భద్రతా ప్రమాణాలు పాటించని ఇండ్లు, చీకటి ప్రదేశం, పాత గ్రిల్స్, బలహీనమైన తాళాలు ఉన్న ఇండ్లలో దొంగలు పడే అవకశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలి. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. వేసవి కాలంలో తాళం వేసిన ఇండ్లు, ఇంటి ముందు పార్కింగ్ చేసిన వాహనాలు, ఆటోలను దొంగలు తస్కరిస్తారు. జన సంచారంతో కూడిన బస్‌స్టేషన్‌లు, పార్కులు, గార్డెన్స్, కళాశాలలు, షాపుల ముందు నిలిపిన వాహనాలు చోరీ అవుతాయి. ఆరుబయట వాహనాలకు హాండిల్‌లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. శుభకార్యాల్లో బంధువుల్లా కలిసిపోయి దృష్టి మరల్చి దొంగతనాలు చేస్తారు. ఒంటరిగా వెళ్లే మహిళల మెడ నుంచి గోల్డ్ చైన్‌ను దొంగిలించడం వంటివి జరుగుతాయి. అప్రమత్తంగా ఉండాలి. బయటకు ఒంటరిగా వెళ్తున్నప్పుడు బంగారు నగలను ధరించకపోవడం ఉత్తమం. అవసరమైతే గిల్ట్ నగలను ధరించండి. పగటి వేళల్లో కాలనీల్లో చిరువ్యాపారుల్లా, సేల్స్ రిప్రజెంటేటివ్‌ల్లా, అడ్రెస్ కోసం వెతుకుతున్న వారిలా పర్యటిస్తూ రెక్కీ నిర్వహిస్తారు. అనుమానాస్పద వ్యక్తులుంటే స్థానిక పెట్రోలింగ్ పోలీసులకు మరియు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలి. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊలకు వెళ్లేవారు విలువైన వస్తువులు వెంట తీసుకెళ్లాలి.బ్యాగుల్లో బంగారు నగలు, డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంట్‌ను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం.

30 ఎక్కువగా శబ్దం వచ్చే కూలర్లు వాడకూడదు. దొంగల అలికిడి వినిపించదు. అనుమానాస్పద వాహనాల్లో ప్రయాణించరాదు.వీలైతే ఇంటి ఆవరణలో పెంపుడు కుక్కలను కట్టేయాలి. ఇంట్లో ఎటువంటి శబ్దం, అలికిడి వినిపించినా వెంటనే అప్రమత్తం కావాలి. అలసత్వం ప్రదర్శించరాదు.వృద్ధులు, మహిళలు, చిన్నారులు రాత్రి వేళ ఒంటరిగా ఉండకుండా జాగ్రత్త పడాలి.చిన్నారుల మెడలో ఎక్కువగా బంగారం ఉంచడం శ్రేయస్కరం కాదు. అపరిచిత వ్యక్తులకు ఇళ్లు అద్దెకు ఇవ్వకుండా జాగ్రత్త పడాలి. ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే ఆరాతీయడం, వారి ఫోన్ నెంబర్లను, వివరాలను సేకరించాలి. దీని ద్వారా చోరీలు జరిగే అవకాశాలను నివారించవచ్చు. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.

రాత్రి సమయంలో కొత్తవారు ఎవరైనా వచ్చినా వారి వివరాలు తెలుసుకుని రిజిస్టర్‌లో నమోదు చేసుకోవడం మంచిదని అపార్టుమెంట్ వాచ్‌మెన్‌లకు తెలపాలి. తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. పోలీసు స్టేషన్ నెంబర్, వీధుల్లో వచ్చే బ్లూ కోల్ట్స్,పెట్రో కార్ పోలీస్ సిబ్బంది యొక్క నెంబర్ దగ్గర పెట్టుకోవాలి. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం.ఎప్పుడు కూడా స్థానిక పోలీసు స్టేషన్ నెంబర్ దగ్గరుంచుకోవడం మంచిది. కాలనీలలో/గ్రామాలలో అనుమానాస్పద, కొత్త వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే 100 డయల్ లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100, కు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# తెలంగాణ రాష్ట్రంలో రోళ్ళు పగిలే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

నిప్పుల కొలిమిని తలపించేలా ప్రచండ భానుడు ఉగ్రరూపం దాలుస్తున్నాడు. ఎండ తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న క్రమంలో ఒకపక్క ఎండల పైన అలెర్ట్ ఇస్తూనే, మరొకవైపు కొన్ని జిల్లాలలో వర్షాలు కురుస్తాయని, ఏ జిల్లాలో పరిస్థితి ఏ విధంగా ఉంటుందో క్లియర్ గా భారత వాతావరణ శాఖ అలర్ట్ ఇచ్చింది. నేడు ఈ జిల్లాలలో వడగాలులు.. అలెర్ట్



**అక్షర విజేత కామారెడ్డి బ్యూరో**

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో నేటి నుంచి నాలుగు రోజుల పాటు వాతావరణం ఏ విధంగా ఉంటుందో, ఏ జిల్లాలలో ఎండలు, ఏ జిల్లాలలో వానలు కురిసే అవకాశం ఉందో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. ఏప్రిల్ 6వ తేదీన అంటే నేడు ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలలో వడగాలులు ఇస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని భారత వాతావరణ శాఖ సూచించింది.

**ఈ జిల్లాలలో నేడు ఆరెంజ్ అలెర్ట్**

అయితే నేడు రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో 41 డిగ్రీల నుండి 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయి అని పేర్కొంది. ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, సూర్యాపేట, వనపర్తి, జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది. ఈ జిల్లాల ప్రజలు ఎండ సమయంలో బయటకు రాకుండా ఉండాలని సూచించింది.

**రేపు ఈ జిల్లాలలో ఉరుములు, మెరుపులతో వర్షాలు**

ఏప్రిల్ 7వ తేదీన ఉరుములు మెరుపులతో కూడిన ఈదురుగాలులు వీస్తాయని, కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ముఖ్యంగా ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉదని పేర్కొంది.

**రేపు ఈ జిల్లాలలో మాత్రం వేడి గాలులు, ఉక్కపోత**

కొన్ని జిల్లాలలో వర్షాలు కురుస్తుంటే తెలంగాణ జిల్లాలైన రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లిలో విపరీతమైన ఎండతో కూడిన ఉక్కపోత పరిస్థితులు, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాలలో ఎండతో పాటు వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

**ఏప్రిల్ 8న ఈ జిల్లాలకు వర్ష సూచన**

ఏప్రిల్ ఎనిమిదవ తేదీన ఉరుములు మెరుపులతో కూడిన 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో వీచే ఈదురు గాలులు తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో వీచే అవకాశం ఉందని, కొన్ని చోట్ల వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. ముఖ్యంగా ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లోని ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

**ఈ జిల్లాలలోనూ కాస్త వాతావరణం చల్లబడే అవకాశం**

అంతేకాదు జగిత్యాల్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి జిల్లాలలో కూడా ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి జల్లులు పడే అవకాశం ఉందని పేర్కొంది. దీంతో ఈ జిల్లాలలోనూ కాస్త వాతావరణం చల్లబడే అవకాశం ఉంది.

**ఏప్రిల్ 9న ఇలా..**

ఏప్రిల్ 9వ తేదీన ఉరుములు మెరుపులతో కూడిన ఈదురుగాలులు, తేలికపాటి వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో సంభవించే అవకాశం ఉందని పేర్కొంది. మొత్తంగా భానుడి భగభగలతో పాటు, తేలికపాటి వర్షాలు కూడా ఉండటంతో అందుకు తగినట్టు రైతులు ముఖ్యంగా జాగ్రత్తగా ఉండాలి.

# రెండు కుటుంబాల నూతన వధువులకు పుస్తె మట్టెలు అందజేసిన కొల్చారం మండల బిజెపి నాయకులు



**కొల్చారం, అక్షర విజేత :**

కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన పల్లె నర్సమ్మ – రత్నయ్య దంపతుల కుమార్తె శిరీష వివాహానికి బిజెపి రాష్ట్ర నాయకుడు రఘువీరారెడ్డి సహకారంతో శుక్రవారం నాడు కొల్చారం మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడు పాతూరి దయాకర్ గౌడ్ , పల్లె రవికాంత్ , మల్లేశం పుస్తె మట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ నాయకులకు నరసమ్మ రత్నయ్య దంపతులు వారి కూతురు వివాహానికి పుస్తె మట్టెలు అందజేసినందుకు బిజెపి పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**అప్పాజీపల్లి గ్రామంలో. :**

కొల్చారం మండలం అప్పాజీపల్లి గ్రామానికి చెందిన కాదురి సుశీల – అంజయ్య దంపతుల కుమార్తె సునీత వివాహానికి రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు రఘువీర రెడ్డి సహకారంతో కొల్చారం మండలానికి చెందిన రెండు గ్రామాల నూతన వధువులకు పుస్తె మట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడు పాతూరి దయాకర్ గౌడ్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు పల్లె రవికాంత్ , బైకరి మల్లేశం, రఘు, కృష్ణ , ఎల గొ %శీ%డ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

– కేంద్ర లో మరోసారి రాష్ట్రం లో ఒకసారి బిజెపి పాలన రావాలి.

–జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్.



**అక్షర విజేత జీలుగుమిల్లి**

జీలుగుమిల్లి మండల కేంద్రం లో బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆయన ఇంటి ఆవరణలో ఘనంగా గా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్దాంతాలు ప్రజలకు ఎంతో సంతృప్తి కరంగా ఉన్నాయని అన్నారు. మోదీ పాలన లో గ్రమా స్థాయి నిధులు మంజూరు చేయడం తో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలతో ప్రజలు ఆనందంగా ఉంటున్నారని,కేంద్రం లో బిజెపి మరోసారి రాష్ట్రం లో ఒకసారి బిజెపి అధికారం లోకి వస్తె మరింత అభివృద్ధి కి సాధ్యం అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్ల రాంబాబు,కేసుబోయిన బాబి తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి మండల కేంద్రంలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణ



**అక్షర విజేత, కొమురవెల్లి:**

బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం రోజున రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కొమురవెల్లి మండలంలోని అన్ని గ్రామాలలో భూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగరవేయడం జరిగింది. మండల అధ్యక్షులు బురుగోజు నాగరాజు సొంత గ్రామం అయినాపుర్ లో జెండా ఎగరవేయడం జరిగింది. అలాగే టిఫిన్ బైటక్ కార్యక్రమము కూడ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలు గ్రామాలలో పలువురు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు బీజేపీ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతు రానున్న పార్లమెంట్ ఎన్నికలలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ని భారి మెజార్టితో గెలిపియ్యాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ దండ్యాల లక్ష్మా రెడ్డి, మండల ఊపా అధ్యక్షులు ఈగ కనకయ్య, సోషియల్ మీడియ కన్వీనర్ పుట్ట కనకయ్య, సీనియర్ నాయకులు గుర్రాల రాములు, కొంతం రాజు, వగలబోయిన నారాయణ, ఎంబి మహేష్ తదితరలు పాల్గొన్నారు.

# ఓకే సారి 20 మంది వాలంటీర్ల రాజీనామా

**అక్షర విజేత జీలుగుమిల్లి :**



దర్భ గూడెం సచివాలయ లో 20 మంది వాలంటీర్లు ముఖమ్మడి రాజీనామా జీలుగుమిల్లి ఏప్రిల్ 6... జీలుగుమిల్లి మండలంలోని దర్భ గూడెం గ్రామ సచివాలయంలో 20 మంది సచివాలయ వార్డు వాలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా పత్రమును శనివారం జీలుగుమిల్లి ఎంపీడీవో ఎం. మంగ తాయారు ఎంపిడిఓ కార్యాలయంలో అందించారు వాలంటరీలు మాట్లాడుతూ 2019వ సంవత్సరం నుండి 2024 ఏప్రిల్ రెండో తేదీ వరకు దర్భ గూడెం సచివాలయ వాలంటరీలుగా విధులు నిర్వహించామని మూడు నాలుగు 2024 తేదీ నుండి విధులకు ఎన్నికల నిమిత్తం ఎలక్షన్ కమిషన్ ఆదేశాల అనుసరిస్తూ విధులకు వాలంటరీగా దూరంగా ఉంచడం ద్వారా కొవ్వాసు మౌనిక మనస్థాపన చెంది స్వచ్ఛందంగా వాలంటరీ విధులకు వాలంటరీలు చేస్తున్న సేవకు స్వచ్ఛందంగా తమ రాజీనామాను చేస్తున్నట్లు ఎంపీడీవోకి తెలిపారు ఈ రాజీనామాలను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపించడం జరుగుతుందని ఆమె అన్నారు

# బిజెపికి పార్లమెంటు ఎన్నికల్లో పట్టం కట్టండి

**అక్షర విజేత, మోర్తాడ్ :**



ప్రధాని మోడీ ఆధ్వర్యంలోనే భారతదేశ ప్రజలు అత్యున్నత స్థానంలో నెలకొల్పుతారు నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ భారతీయ జనతా పార్టీ కార్యాలయం ముందు బిజెపి మోర్తాడ్ మండల పార్టీ అధ్యక్షులు పుప్పల నరేష్, పలువురు నాయకులు బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అంతేకాకుండా మండలంలోని ఆయా గ్రామాలలో బిజెపి పోలింగ్ బూత్ నాయకులు జండాలను గ్రామ గ్రామాన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోర్తాడ్ బిజెపి మండల అధ్యక్షులు మాట్లాడుతూ ప్రధాని మోడీ ఆధ్వర్యంలో దేశం ఎంతో అభివృద్ధి కాకుండా అత్యున్నత స్థాయికి ఎదిగిందన్నారు. ఈసారి జరిగే లోక్సభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు బిజెపికి ఓటు వేసి 400 సీట్లు గెలిపిస్తే ప్రపంచంలోనే భారతదేశాన్ని ప్రపంచ దేశాలు గర్వించే రీతిలో, దేశ ప్రజలకు ప్రతి ఒక సంక్షేమ పథకాన్ని అందించి అమలు చేస్తారని ఆయన పేర్కొన్నారు. గత పాలకులు అవినీతి, కుంభకోణాలు, అక్రమాలు, దేశంలో మత విద్వేషాలు, విదేశీయులకు తలొగ్గి పాలన చేయడం వల్లే దేశం అధోగతి పాల అయిందన్నారు. మళ్లీ ప్రధాని మోడీ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వచ్చిన తర్వాత దేశం ప్రగతితో పాటు, ప్రపంచ దేశాలు గర్వించే రీతిలో పాలన కొనసాగిస్తున్నారు. ప్రధాని మోడీ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసినప్పటికీ అవి తెలంగాణలో పాలకులు అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా మోడీ అమలు చేసిన పథకాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి ప్రజలకు ప్రతి సంక్షేమ పథకాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు కుంట శ్రీనివాస్, ఏలేటి సాయన్న, మండల అధ్యక్షులు జెడి గంగారెడ్డి, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కోరం ప్రకాష్, మాజీ ఎంపీటీసీ ఎమ్మాజిమురళి గౌడ్, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు భోగా దేవేందర్, సీనియర్ నాయకులు గంగ మోహన్, వాల్ గోట్ శేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడి లో బీజేపీ 44 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అక్షర విజేత: చిగురుమామిడి :**







భారతీయ జనతా పార్టీ 44 ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని చిగురుమామిడి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు జెండా ఆవిష్కరణ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరయ్యారు . ఈ సందర్భంగా చిగురుమామిడి గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు పెనుకుల సంపత్ ని రాంగోపాల్ రెడ్డి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ జెండా ఆవిష్కరణ అనంతరం పార్టీ కార్యాలయంలో పార్టీ పిలుపు మేరకు టిఫిన్ బైటెక్ నిర్వహించారు. టిఫిన్ బైటక్ యొక్క ముఖ్య ఉద్దేశం, భారతదేశంలో భారతీయ జనతా పార్టీ యొక్క గొప్పతనం, ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాల పాలన గురించి బీజేపీ కార్యకర్తలు అందరికీ వివరించారు.. అలాగే ఇప్పుడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఏవిధంగా ఘన విజయం సాధించాలని దిశనిర్దేశం చేశారు . ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు కంది శంకర్, పెందోట రఘునాథ్ చారి, పడాల శ్రీనివాస్ ,కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ బిజెపి నాయకులు కార్యకర్తలు విశ్వకర్మ యోజన మండల కన్వీనర్ గొల్లపల్లి సదాచారి, పేరాల రవీందర్,పెంద్యాల రాజేందర్,బూత్ అధ్యక్షులు ఆరెళ్ల శ్రీనివాస్, బొమ్మగాని మధుసూదన్,శ్యామకూర చంద్రశేఖర్,రాగుల రవీందర్ ,నిమ్మ రమాకాంత్, బుర్ర సతీష్,వివిధ గ్రామాలకు చెందిన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు సేవ చేసే అవకాశం రావడం తన అదృష్టం

**-డాక్టర్ కవిత రెడ్డి**




**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :**

విధి నిర్వహణలో ఎప్పుడు బిజీగా ఉండే జర్నలిస్టులకు ఎండ నుంచి కాపాడెందుకు తన వంతు సేవ చేసే అవకాశం రావడం అదృష్టమని డాక్టర్ కవిత రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో కవిత రెడ్డి హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచితంగా క్యాప్ (టోపి) లను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జర్నలిస్టు కుటుంబాల మహిళల కోసం వంద రూపాయల (ఓపి) తో ఉచితంగా వైద్యం అందించడం కోసం హెల్త్ కార్డులను అందజేస్తున్నమన్నారు. విధి నిర్వహణలో ఎప్పుడు బిజీ గా ఉండే జర్నలిస్టుల కోసం ఎండకాలం మొదలవ్వడంతో ఉష్ణోగ్రతలు ఎక్కువగా పెరిగాయని, వడ దెబ్బ తగిలే అవకాశం ఉన్నందున తన వంతుగా టోపీ లు అందజేయటం సంతోషంగా ఉందని అన్నారు. జర్నలిస్టుల కోసం ఏ అవసరం వచ్చినా తాను సిద్ధంగా ఉంటానని అన్నారు. వైద్య వృత్తి పై మమకారంతో నిజామాబాదులో హాస్పిటల్స్ స్థాపించి, పేద, మధ్యతరగతి వారికి సేవలు అందించాలనే ముఖ్య ఉద్దేశంతో సేవ చేస్తున్నామన్నారు. హాస్పిటల్ స్థాపించినప్పటి నుండి ఇప్పటివరకు ఎన్నో సేవలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లాబ్ అధ్యక్ష కార్యదర్శులు, అంతడుపుల రామకృష్ణ, బైరి శేఖర్, కోశాదికారి సందీప్, మండేమోన్, సిరిగాద ప్రసాద్, గంగాధర్, బొబ్బిలి నర్సయ్య, రాజ్ కుమార్, ఇంగువ శ్రీనివాస్, జైపాల్, శ్రీకాంత్, భాస్కర్, శ్రీనివాస్, సుదర్శన్, రతన్, రాజు, కర్క రమేష్, సురేందర్, రాజలింగం, నర్సింలు, రవి, రవి చరణ్, షేక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రైతు వ్యతిరేక ప్రభుత్వం

**- ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలిలిలి**
**- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి**
**- రైతులకు 24 గంటల కరెంటు ఖచ్చితంగా ఇవ్వాలి**
**-బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి**

**అక్షరవిజేత, కామారెడ్డి బ్యూరో :**



కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమ మాజీ శాసనసభాపతి బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా బాన్సువాడ డివిజన్ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో రైతు వ్యతిరేక నిరసన దీక్ష సందర్భంగా , ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ" కామారెడ్డి జిల్లా లోని బాన్సువాడ డివిజన్ కేంద్రంలో గల అంబేద్కర్ చౌరస్తాలో రైతు దీక్ష నిర్వహించారు. రైతు దీక్ష లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా రైతు వ్యతిరేక విధానాలు అవాలంభిస్తోందని ఆరోపించారు. సాగు నీరు ఇవ్వకుండా, రైతు బంధు, రుణ మాఫీ వంటి పథకాలను నిర్వీర్యం చేస్తుందన్నారు. వరి పంటకు బోనస్ ఇవ్వకుండా, ఎండిపోయిన పంటలకు నష్ట పరిహారం ప్రకటించకుండా రైతులను మోసం చేస్తోందన్నారు. గత ప్రభుత్వాన్ని బదులం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ చూస్తుందని, రైతుల పంటలు ఎండిన రైతులు ఆత్మహత్యలు చేసుకున్న పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని 24 గంటల కరెంట్ ఇస్తామని సగం కరెంట్ కూడా రైతులకు ఇవ్వడం లేదని మండి పడ్డారు. రైతులకు పెట్టుబడి సాయం రూ. 15 వేలు ఇస్తామని ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. మండుటెండల్లో రైతులకు నీళ్లు తాపే సోయి కాంగ్రెస్ వారికి లేదని మిషన్ భగీరథ నీటిని గత ప్రభుత్వం అందించిందని దాన్ని కొనసాగించలేని స్థితిలో కాంగ్రెస్ దద్దమ్మలు ఉన్నారన్నారు. ఎంపీ ఎన్నికలకు ముందు అన్ని హామీలు అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు కోడ్ ను సాకుగా చూపిస్తున్నారని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు తప్పుని సరిగా బుద్ధి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ పై బురద జల్లడం మాని ఎన్నికల హామీలను నెరవేర్చే విధంగా పని చేయాలని సూచించారు. ఈ దీక్షలు ఆరంభం మాత్రమేనని మా పార్టీ ఉద్యమ పార్టీ అని, మళ్లీ ఉద్యమ బాట పడుతామని వేటాడి వెంటాడుతమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జి పోచారం భాస్కర్ రెడ్డి, మునిసిపల్ అధ్యక్షులు జంగం గంగాధర్ బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు , కౌన్సిలర్లు , ఎజాజ్, శ్రీధర్ బీ అర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దు పై రాజకీయ పార్టీలు స్పష్టతనివ్వాలి

**అక్షర విజేత మరిపెడ :**



పాత పెన్షన్ పునరుద్ధరణ పై మేనిఫెస్టోలో చేర్చాలి తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ దేశ వ్యాప్తంగా ఉన్న జాతీయ, ప్రాంతీయ,రాజకీయ పార్టీలు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్) రద్దు పై స్పష్టమైన హామీ ఇచ్చి పాత పెన్షన్ స్కీం( ఓ పి ఎస్) పునరుద్ధరణ పై మేనిఫెస్టోలో చేర్చాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు సిపిఎస్ రద్దు-పాత పెన్షన్ పునరుద్ధరణ అంశాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో స్పష్టంగా ప్రకటించాలని ఆయన శనివారం ఒక ప్రకటనలో కోరారు. పాత పెన్షన్ విధానం కోసం దేశంలో ఉన్న 84 లక్షల మంది సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు తెలంగాణలో 2.30 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలు వెయ్యి కండ్లతో ఎదురు చూస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలకు సరైన విధంగా చేర్చి వారికి లబ్ధిచేకూరేలా చేసేది ఉద్యోగులే అని అన్నారు. 2004 తర్వాత ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ వ్యతిరేకిస్తున్న సిపిఎస్ విధానాన్ని ప్రభుత్వాలు ఎందుకు రద్దు చేయడం లేదని ప్రశ్నించారు. ఇప్పటివరకు 10 లక్షల కోట్ల ఉద్యోగుల ప్రభుత్వ గ్రాంట్ షేర్ మార్కెట్లో పెట్టుబడులుగా వెళ్లాలని వివరించారు. 84 లక్షల కుటుంబాలకు సామాజిక కార్పించారని పియఫ్ఆర్డీఏ చట్టం నుంచి ప్రభుత్వ ఉద్యోగులను మినహాయించాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలు ఈ చట్టంపై నిర్ణయం తీసుకొని మేనిఫెస్టోలో స్పష్టంగా ప్రకటించాలని కోరారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట్ లో భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించరు అనంతరం బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ 1980 లో ప్రారంభం అయ్యి రెండు ఎంపీ సీట్లతో ఈరోజు నరేంద్ర మోడీ సారథ్యంలో మొదటి విడత 282, రెండోసారి 303 మూడోసారి సొంతంగా 370 ఎన్డిఏ కు 400పైగా సీట్లకు చేరువలో నేడు 12కోట్ల సభ్యత్వంతో ప్రపంచంలోనె అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించి, గత పది సంవత్సరాల నుండి ఉత్తమ పరిపాలనలో ప్రపంచంలో అగ్రదేశాల సరసన చేరి మూడవస్థానానికి చేరుకోవడం అన్నింటికీ మించి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముఖ్యంగా తీవ్రవాదులు మరియు పక్కనున్న శత్రు దేశాలు భారతదేశం వైపు కన్నెత్తి చూడాలంటే వెన్నులో వణుకు పుట్టేలా దీటైన జవాబిస్తూ అత్యంత భద్రత కల్పిస్తూ,దేశాన్ని దేశప్రజల కాపాడుకుంటూ సబ్కా సాత్ సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్ సంకల్పంతో వికసిత్ భారత్ నినాదంతో ముందుకు దూసుకుపోతున్నదని కొనియాడారు ఈ కార్యక్రమంలో గోనె మల్లారెడ్డి,నల్ల రాంచంద్రరెడ్డి, డి ప్రభాకర్ రెడ్డి, సీతారాంరెడ్డి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు అనంతరం పోలింగ్ బూత్ అధ్యక్షులు పి మాధవరెడ్డి పార్టీ జండా ఆవిష్కరణ చేయడం జరిగింది వై జంగారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:**



బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ ఆధ్వర్యంలో బెల్లంపల్లి డివిజన్ లోని అన్నీ మండలాల మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. వేసవి కాలం దృష్ట్యా ఏ ఒక్క గ్రామములో కూడా త్రాగునీటి సమస్య కలగకుండా చూడాలని, ఒకవేళ గ్రామములో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలోని బోర్లు ఎండిపోయినట్లయితే రైతుల వద్ద ఉన్న వ్యవసాయ బోర్ల నుండి నీటి సరఫరా చేయాలని తెలిపారు. ఎండల తీవ్రత దృష్ట్యా అన్నీ ముఖ్యమైన కూడళ్ల వద్ద చలివేంద్రములు ఏర్పాటు చేయాలని నియోజకవర్గములోని అన్నీ గ్రామాలు కలుపుకొని దాదాపు 60 చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులను ఆదేశించారు. అలాగే అగ్ని మాపక సిబ్బంది కూడా అందుబాటులో ఉండి ఎలాంటి ప్రమాదాలు జరిగిన తక్షణమే స్పందించాలని కోరారు. అలాగే అన్నీ శాఖల వారు తమ కార్యాలయాలలో చలి వేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని ఆర్డీఓ సూచించారు.

# మంచినీరు త్రాగునీరు కోసం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సహాయం.



**అక్షర విజేత: జడ్చర్ల :**

ఈరోజు మిడ్జిల్ మండలం వేముల గ్రామంలో ఎండాకాలం ఎండల ప్రభావం గరిష్ట ఉష్ణోగ్రతలు వలన వేముల గ్రామంలో కొత్త గడ్డ కాలనీవాసులకు త్రాగునీరు కొరత ఉంది. దీనిని గమనించిన వేముల గ్రామ కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి కి త్రాగునూరు సమస్య గురించి కొత్త గడ్డ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వివరించగా తక్షణమే స్పందించి తన సొంత డబ్బులతో బోర్ వేయించినాడు. రెండు వందల ఫీట్ల లోతులో నీరు రావడంతో కాలనీ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఉన్నటువంటి తాగు నీటి సమస్య తీరిపోతుందని నీళ్లు పుష్కలంగా రావడంతో గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు కొత్తగడ్డ కాలనీవాసులు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ స్థానిక జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపినారు.

# బైరాపూర్ గ్రామంలో హనుమాన్ స్వాములకు మండల బిక్ష ఏర్పాటు

**-అంగీర్గ పద్మ,దుబాయ్ విట్టల్ గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో మండల బిక్షఏర్పాటు**



**అక్షర విజేత కామారెడ్డి బ్యూరో :**

మండలం బైరాపూర్ గ్రామంలో హనుమాన్ మందిరంలో శనివారం అంగీర్గ పద్మ,దుబాయ్ విట్టల్ గౌడ్ దంపతుల పెద్ద కుమారుడు అంగీర్గ సంజీవ్ గౌడ్ ఆధ్వర్యంలో హనుమాన్ మాలదార స్వాములకు మండల బిక్ష శనివారం ఏర్పాటు చేశారు. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామికి అభిషేకం,హనుమాన్ మాలదారులు పూజా కార్యక్రమం నిర్వహించి ఆంజనేయ స్వామి వారికీ నైవేద్యం సమర్పించి బిక్షనూ స్వీకరిచారు. బిక్ష అనంతరం స్వాములకూ పండ్ల పంపిణి చేశారు. మండల ఆయా గ్రామాల హనుమాన్ గురు స్వాములకు శాలువాలతో ఘనంగా సత్కరించారు మరియు వారి కుటుంబ సభ్యులకూ శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని హనుమాన్ స్వాములు ఆశీర్వదించారు.

# మరమ్మత్తుల కారణంగా విద్యుత్ కు అంతరాయం

**-ఏ డి ఈ సత్యనారాయణ రెడ్డి**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :**



ఏప్రిల్ 7న ఉదయం 9:30 గంటల నుండి 11:30 గంటల వరకు33 కె.వి లైన్ మరమ్మత్తుల కారణంగా దారూర్ మండలం నందు నాగారం, నాగసముందర్ సబ్ స్టేషన్ పరిధి లో గల గ్రామాలకి విద్యుత్ అంతరాయము ఉంటుందనీ ఏ డి ఈ సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. విద్యుత్ మరమ్మత్తుల వలన విద్యుత్ పలు గ్రామాలలో ఉండదని అన్నారు. నాగారం, నాగ సంబంధర్ సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాల ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన తెలియజేశారు.

# గ్లోబల్ మోడల్ స్కూల్లో డిజిటల్ విద్య



**అక్షర విజేత మరిపెడ:**

విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించాలని, బంగారు భవిష్యత్తును అందించాలనే ఉద్దేశంతో మరిపెడ మండలంలోని ఏ ప్రైవేట్ స్కూల్లో లేని విధంగా గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్ లో డిజిటల్ విద్యను అందిస్తున్నామని స్కూల్ చైర్మన్ జరుపుల కాలు నాయక్ అన్నారు. గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్ ఆవరణంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో డిజిటల్ విద్యను ప్రారంభోత్సవం చేశామన్నారు. వేగంగా ప్రపంచంలో మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా, అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన విద్యను విద్యార్థి దశ తొలిమెట్టు నుండే అందజేస్తామన్నారు. నేటి విద్యార్థిని విద్యార్థులు డిజిటల్ విద్యను సులువుగా వేగంగా అర్థం చేసుకునే పరిస్థితుల్లో ఉన్నారు.

Printed, Published and Owned by B.ANILKUMAR, H. No. 2-6 Tharigoppula, Jangoan Dist. - 506224, Telamgana State published at DAIWIK PUBLICATION pvt Ltd. printed at SNEHITHA PRINTERS H.NO. 2-6, Tharigoppula, Jagoan Dist- 506224 Telangana State Editor: B.ANILKUMAR, RNI No.: TELTEL/ 2021/81079, Cell:7702866885 Email: vijethatelugudaily@gmail.com

# విద్యార్థులకు పరీక్ష అట్టల పంపిణీ



**అక్షర విజేత, మాక్లూర్ :**
గుంజిలి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శనివారం పరీక్ష అట్టలను పంపిణీ చేశారు.స్థానిక గ్రామపంచాయతీలో కారోబర్ గా విధులు నిర్వహించిన శంకర్ ప్రమాదంలో మృతి చెందారు.ఆయన పుట్టినరోజు సందర్భంగా శంకర్ కుటుంబసభ్యులు జ్ఞాపకర్థకంగా పిల్లలకు వీటిని అందించారు.సేవాదృక్పథంతో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయమని మాజీ సర్పంచ్ శేఖర్,నాయకులు రంజిత్ ఈ సందర్భంగా శంకర్ కుటుంబ సభ్యులను అభినందించారు.అనంతరం విధినిర్వహణలో శంకర్ గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు.

# సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సాయుధ బలగాలతో కవాతు



**అక్షర విజేత జీలుగుమిల్లి :**
సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జీలుగుమిల్లి మండలం లోని ములగలంపల్లి గ్రామంలో సాయుధ బలగాలతో కవాతు నిర్వహించిన పోలీసులు ప్రతి ఒక్కరూ ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండ పోలింగ్ కేంద్రాల వద్దకు వచ్చి ధైర్యంగా ఓటు వేసేందుకు భరోసాగా బలగాల తో కవాతు నిర్వహణ .

# బాచుపల్లి జీతే పీర్ దర్గాను దర్శించుకున్న బిఆర్ఎస్ నాయకులు



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ పరిధిలోని బాచుపల్లి లోని జీతే పీర్ దర్గాను ఎమ్మెల్యే కేపీ. వివేకానందా, బిఆర్ఎస్ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం రాబోయే ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ గెలుపొందాలని కోరుతూ చాధర్ ను సమర్పించారు.ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, జీతే పీర్ దర్గా అధ్యక్షులు సయ్యద్ ఫరూక్ అలీ, దర్గా కమిటీ సభ్యులు, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరీమణులకు రంజాన్ తోఫా అందజేసిన ఎంఐఎం అధ్యక్షుడు



**అక్షర విజేత పెబ్బేర్ :**
పెబ్బేరు మండల అధ్యక్షుడుఎండి అఫ్రోజ్, పెబ్బేరు మండలం మాలపల్లి గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా గ్రామంలో నివాసం ఉంటున్న కుటుంబాలకు చీరలు మరియు నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. రంజాన్ మాసంలో సేవ చేయడమే దైవ ప్రార్థనకు అసలైన నిదర్శనం ,సేవ చేయడం ద్వారా నే ఆ అల్లా ఆశీస్సులు లభిస్తాయని ఎండి అఫ్రోజ్ తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు మండల ఎంఐఎం అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్,ఉప అధ్యక్షుడు జకీర్, ఎం.డి గౌస్,జాయింట్ సెక్రటరీ అమెర్,సమీర్,ఆమీన్ పాషా, ఇర్ఫాన్ మాలపల్లి మైనారిటీ నాయకులు సలాం తదితరులు పాల్గొన్నారు.

# మోర్తాడ్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఏర్పాటు



**అక్షర విజేత, మోర్తాడ్ :**
నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ ఫైవ్ స్టార్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఏర్పాటు జరిగింది. మోర్తాడ్ ఫైవ్ స్టార్ ఆటో యూనియన్ అధ్యక్షులుగా సయ్యద్ హర్షద్, కార్యదర్శిగా షాకీర్, కోశాధికారిగా సాయి, కొత్తపల్లి గంగాధర్, భూమేశ్వర్లతో కూడిన, నూతన స్టార్ ఆటో యూనియన్ మోర్తాడ్ కార్యవర్గం ఏకగ్రీవంగా నియామకం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫైవ్ స్టార్ఆటో యూనియన్ అధ్యక్షులు సయ్యద్ హర్షద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం తమకు ఆటో స్టాండ్ స్థలంచూపించలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తమకు ఆటో స్టాండ్ పై స్థలాన్ని సేకరించి చూపించాలని కోరారు. అంతేకాకుండా ఉచిత బస్సు మహిళలకు పథకం అమలు చేయడం వల్ల, తమ ఆటో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల కుటుంబాలను సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నెలకు 12 వేల ఆర్థిక సాయం అందించాలని ముహూర్తాలు ఫైవ్ స్టార్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గ సభ్యులు కోరారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



**అక్షర విజేత కోరుట్ల :**
కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన హనుమండ్ల బాలాజీ బైక్ పై నుండి పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించగా శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ పరామర్శలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ విఠల్ రవీందర్ రెడ్డి బోయినిపల్లి సత్యం రావు ద్యాగ గంగాధర్ చిట్టిబాబు మాజీ ఎంపీటీసీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా బీజేపీ అవిర్భవ దినోత్సవం



**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :**
జిల్లా కేంద్రంలోని 21 డివిజన్ లోని 34వ బూతులలో జెండా ఆవిష్కరించడం జరిగింది. దేశానికి పునఃవైభవం తెచ్చి విశ్వగురుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఏర్పడిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు, నాయకులకు శుభాకాంక్షలు తెలుపుతున్నామని పార్లమెంట్ ప్రభారి వెంకటరమణి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, నాగోళ్ళ లక్ష్మీనారాయణ, దొంతుల రవి బూతు అధ్యక్షులు 30వ భుత్ అధ్యక్షులు నరేందర్ వర్మ, 32వ భూత్ అధ్యక్షులు బొబ్బిలి మహేష్, 33వ భూత్ అధ్యక్షులు అనిల్, 34వ భూత్ అధ్యక్షులు విజయ్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

### తుక్కుగూడ భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున బయలుదేరిన పటాన్ చెరు నియోజకవర్గ "కాంగ్రెస్ సైన్యం"

**- జన జాతర సభకు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన: కాట శ్రీనివాస్ గౌడ్, నీలం మధు**



**అక్షర విజేత పటాన్చెరు :**
పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేడు తుక్కుగూడలో 10 లక్షల మందితో పెద్ద ఎత్తున నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభ సందర్భంగా పటాన్ చెరు పట్టణంలోని మైత్రి గ్రౌండ్ నుండి తుక్కుగూడ భారీ బహిరంగ సభకు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించి, పటాన్ చెరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరిన నియోజకవర్గ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు, ఎంపీ అభ్యర్థి నీలం మధు గారు.

# ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**అక్షర విజేత, మాక్లూర్ :**
భారతీయ జనతా పార్టీ అవిర్భావదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పార్టీ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రం మాక్లూరులో పార్టీ అధ్యక్షుడు సురేష్ అధ్వర్యంలో పార్టీ జెండాను ఎగురవేశారు. ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు కాశాయజెండాను ఎగురవేసి తమ కర్తవ్యాన్ని గుర్తుచేసుకున్నారు. పార్టీ పటిష్టత కోసం తమందరం కంకణ బద్ధులమై కార్యక్షేత్రంలో పనిచేస్తామని ప్రతినపునారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్ కుమార్, రవి, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌పై చైనా కుట్ర

**-మైక్రోసాఫ్ట్ సంచలన ప్రకటన**



**అక్షర విజేత అంతర్జాతీయం :**
దేశంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ మైక్రోసాఫ్ట్ సంచలన విషయాలు వెల్లడించింది. ఓటర్లను తప్పుదోవపట్టించేందుకు చైనా కుట్రపన్నుతోందని తెలిపింది. భారత్ సహా ఈ ఏడాది జరగనున్న యూఎస్, సౌత్‌కొరియా తదితర దేశాల ఎన్నికలనూ ప్రభావితం చేసేందుకు చైనా సైబర్ గ్రూప్స్ ప్లాన్ చేస్తున్నాయని తెలిపింది. ఏఐతో రూపొందించిన ఫేక్ కంటెంట్‌ను సోషల్ మీడియాలో ప్రచారం చేసి అనుకూల ఫలితాలు పొందేందుకు డ్రాగన్ ప్లాన్ చేస్తోందట.

# ఎమ్మెల్యేను కలిసిన గొట్టుముక్కల నాయకులు



**అక్షర విజేత, మాక్లూర్ :**
ఆర్మూర్ శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డిని గొట్టుముక్కల గ్రామానికి చెందిన భాజాపా నాయకులు శనివారం ఆయన నివాసంలో కలిశారు.స్థానిక యువ నాయకులు ముప్పెడి గంగారెడ్డి, కందూరి సంజీవ్, దారం సంతోష్ ,ల ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు నేమురి నర్సాగౌడ్ తో పాటు మరికొంత మంది పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులకు నిధుల మంజూరు తదితర అంశాలపై చర్చించారు. రానున్న లోకసభ ఎన్నికల్లో భాజపా అభ్యర్థి విజయం కోసం కలిసి కట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు.గ్రామ అభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని భరోసా ఈ ఇచ్చినట్లు నాయకులు చెప్పారు.

# 99 ఏళ్ల వయసులో యూఎస్ పౌరసత్వం



**అక్షర విజేత అంతర్జాతీయం :**
భారత సంతతి మహిళ దాయిబాయి 99 ఏళ్ల వయసులో అమెరికా పౌరసత్వం అందుకున్నారు. తన కుమార్తెతో కలిసి ఆ దేశ ఇమ్మిగ్రేషన్ ఆఫీస్‌లో న్యూట్రలైజేషన్ సర్టిఫికెట్ తీసుకున్నారు. 1925లో ఇండియాలో జన్మించిన ఆమె అమెరికాలోని ఓర్లాండోలో నివాసం ఉంటున్నారు. న్యూట్రలైజేషన్, సిటిజన్‌షిప్ సర్టిఫికెట్ యూఎస్ పౌరసత్వం కల్పిస్తాయి. కాగా దాయిబాయి చాలా ఉల్లాసంగా ఉన్నారని ఇమ్మిగ్రేషన్ ఆఫీస్ ట్విటర్‌లో ఫొటోను పంచుకుంది.

# 'మోదీ పర్యటనతో లక్షద్వీప్‌కు పెరిగిన పర్యాటకులు'




**అక్షర విజేత అంతర్జాతీయం :**
లక్షద్వీప్ పర్యాటకానికి కొత్త రెక్కలొచ్చాయి. ప్రధాని మోదీ పర్యటన తర్వాత ఈ ప్రాంతానికి వచ్చేందుకు పర్యాటకులు ఆసక్తి చూపుతున్నారని అక్కడి పర్యాటక శాఖ అధికారి ఇంతియాస్ మహ్మద్ తాజాగా వెల్లడించారు. 'డిసెంబర్ 2023లో లక్షద్వీప్ దీవులను మోదీ సందర్శించారు. ఆయన పర్యటనతో లక్షద్వీప్‌కు పర్యాటకుల సంఖ్య పెరిగింది. అంతర్జాతీయ, విదేశీ పర్యాటకులు ఈ ద్వీపాన్ని సందర్శించడానికి ప్యాకేజీల కోసం మమ్మల్ని సంప్రదిస్తున్నారు' అని అన్నారు.

# ఆ మారణహోమానికి ఆరు నెలలు



**అక్షర విజేత అంతర్జాతీయం :**
హమాస్-ఇజ్రాయెల్ యుద్ధానికి ఈనెల 7వ తేదీతో సరిగ్గా ఆరు నెలలు పూర్తవుతుంది. అక్టోబర్ 7వ తేదీ తెల్లవారుజామున హమాస్ ప్రారంభించిన దాడితో ఈ మారణహోమం ప్రారంభమైంది. గాజాలో ఇప్పటివరకు 33 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 70 శాతం మంది మహిళలు, చిన్నారులేనని స్థానిక ఆరోగ్య విభాగం పేర్కొంది. ఐరాస వివరాల ప్రకారం.. దాదాపు 17 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. స్థానికంగా 56 శాతానికిపైగా భవనాలు ధ్వంసమయ్యాయి.

# భూకంపం వల్ల దెబ్బతిన్న స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ



**అక్షర విజేత అంతర్జాతీయం :**
అమెరికాలోని న్యూయార్క్ నగరంలో శుక్రవారం భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. ఫిలడెల్ఫియా నుంచి న్యూయార్క్ వరకు, అలాగే అమెరికాలోని తూర్పు ప్రాంతంలోని లాంగ్ ఐలాండ్ వరకు భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 4.8గా నమోదైన ఈ భూకంపం కారణంగా పలు ఇళ్లు, భవనాలు కంపించాయి. ప్రపంచ వింతల్లో ఒకటైన లిబర్టీ విగ్రహం కూడా భూకంపం ధాటికి దెబ్బతిన్నది.

Printed, Published and Owned by B.ANILKUMAR, H. No. 2-6 Tharigoppula, Jangoan Dist. - 506224, Telamgana State published at DAIWIK PUBLICATION pvt Ltd. printed at SNEHITHA PRINTERS H.NO. 2-6, Tharigoppula, Jagoan Dist- 506224 Telangana State Editor: B.ANILKUMAR, RNI No.: TELTEL/ 2021/81079, Cell:7702866885 Email: vijethatelugudaily@gmail.com